Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

315425

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, MONDAY, 20-7-42 ★ No. 108

కాకసస్ వైపునకు జర్మనుల పురోగమనము

ఉత్తర కాకసస్‌లో సంగ్రామ ప్రారంభము

పంటలు శత్రుస్వాధీనము కాకూడదని రషియనుల సంకల్పము

వరోనెజువద్ద జర్మనుల పురోగమనం ఆగిపోయినది

మాస్కో, జూలై 20:—

సోవియటు సైనికాధికారు లీ క్రింది ప్రకటన గావించిరి:—

జూలై 19 తేదీన, మనసైనికులు వరోనెజ్ ప్రాంతమునను, మిల్లారోవా దక్షిణమునను శత్రువులతో యుద్ధము చేసిరి. సైనికాధికారుల ఉత్తరువుల ననుసరించి, మనసైనికులు వరోషిలోవ్‌గ్రాడ్ పట్టణమును ఖాళీచేసిరి. ఇతరప్రాంతములలో మార్పులు లేవు.

ఉత్తర కకేషియాలో సంగ్రామము

మాస్కో, జూలై 19:—

రెడ్‌స్టార్ పత్రికకు యుద్ధరంగమునుండి ఈ క్రిందివార్త వచ్చినది:—

ఇప్పుడు జర్మనులు తమయావత్తుబలమున ఉత్తర కకేషియాలో కేంద్రీకరించుచున్నారు. ఉత్తర కకేషియాలో నిప్పుడు చాల మేరలో యుద్ధము జరుగుచున్నది. జర్మనులింకను క్రొత్తసేనలను తెప్పించుకొనుచు, మన రక్షణశ్రేణు లెచ్చట బలహీనముగా నున్నవో కనుగొని, వానిని భేదించి, మనకు లట్టుగా మనపై దాడిచేయ ప్రయత్నించుచున్నారు.

జర్మనులు అధికసంఖ్యాకులుగా నున్నను మనవారు మెండుగా ప్రతిఘటించుచుండుటచేత, మనరక్షణశ్రేణులను జర్మనులు భేదింపజాలకున్నారు. ఇచ్చట జర్మనులకు చాల గొప్పసైన్యము కలదు. మనవారి తీవ్రముగా ప్రతిఘటించి, బలీయమగు తిరుగుదాడులు గావించినప్పుడే జర్మనుల పురోగమనము ఆగగలదు.

జర్మనుసేనల ఒత్తిడి తగ్గలేదు

లండన్, జూలై 19:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

రాస్టాఫ్, స్టాలిన్‌గ్రాడ్ వైపుగా మరుకు వచ్చుచున్న జర్మనుసైన్యముల వత్తిడి తగ్గినట్లు సూచన లేమియు కనబడుటలేదు. పైగా గత 24 గంటలలో మిల్లరోవా దక్షిణమున యుద్ధరంగము చాల విస్తరించినట్లు వార్తలువచ్చినవి. మిల్లరోవాను పట్టుకొన్న తరువాత జర్మనులు దక్షిణముగా కొద్ది మేరలో ముందుకు రానారంభించిరి. కాని యిప్పుడు వరోనెజ్-రాస్టాఫ్ రైల్వే కరువైనపుల చాల మేరలో వారు పోటుచేయుచున్నారు. రష్యాసేనలం జనుకకుబోవుచు, శమపృష్ఠ భాగమును రక్షించుకొనుటకై రాత్రింబవళ్ళు ఘోరముగా పోరాడుచుండుటచేత జర్మనులకు విశేషనష్టములు కలగుచున్నవి.

10 రోజులలో జర్మనులు 100 మైళ్ళు ముందుకువచ్చిరి

10 రోజుల క్రిందట జర్మనులు రాసాపట్టుకొనిరి. అప్పటినుండియు వారు దక్షిణముగా నూరుమైళ్ళకుపైగా ముందుకువచ్చిరి. మూగన్ రోను నుండి రాస్టాఫ్ మీదికి వచ్చుచున్నారని జర్మను లనిరి. కాని ఈవార్త యిప్పట గ్రుడ్డనపడలేదు. ఈ వార్త నిజమైన యెడల ఈ ప్రమాదము యిక్కడ గూడ సంభవించును. మిల్లరోవా ప్రాంతమున జర్మనులు అనుకూలమగు ఒక ప్రదేశమును పట్టుకొని అచ్చటనుండి రష్యావారి దక్షిణ రంగమంతటికి అపాయము కలిగించుచున్నారనియు, జర్మనుల బ్లాములు నిరభ్యంతరముగా రష్యాకు ఉపద్రవము పడబెట్టు అధికమగుననియు, నేడు రెడ్‌స్టార్ పత్రిక వ్రాసెను. మిల్లరోవానుండి స్టాలిన్‌గ్రాడు దిక్కుగా కల మైదానముల వైపు కద్రవాగు నునాడు జర్మనులు ప్రారంభించిన పోటు విషయమై ప్రస్తుత మేమియు తెలియలేదు. ఇప్పుడు రష్యాసేనలు త్వరత్వరగా వెనుకకు వచ్చి సోవియటు అధికారులు నిర్దేశించిన ప్రదేశములో సమావేశమగుటకు ప్రయత్నించుచున్నవి. రష్యాసేనలు వెనుకకు వెళ్ళకుండ చేయుటకు జర్మనులు ప్రయత్నించుచున్నారు. జర్మనుల ప్రయత్నమింతవరకు ఎచ్చటను నెరవేరలేదు. శత్రువుల కండ్లముందర పంటకోయుటకు రష్యావారు ప్రయత్నించుచున్నారు. వరోనెజ్ ప్రాంతమునందలి నల్లరేగడ భూమిలో పండు పంటను రష్యావారు వదలుకొనవలసివచ్చెను. కాబట్టి ధాన్యమును యిండ్లకు చేర్చుకొనుటకు డాన్ ఇతర ప్రాంతములయందలి వైతులు త్వరపడుచున్నారు. స్టాలిన్‌గ్రాడ్ రాష్ట్రములో చలికాలపు పంట కోత యిదివరకే ప్రారంభమయ్యెను. కిబానులో పైరుకోతకు సన్నాహములు వడివడిగా జరుగుచున్నవి.

వరోనెజ్‌వద్ద జర్మను పురోగమనము ఆగినది

మాస్కో, జూలై 19:—

వరోనెజ్ ప్రాంతమునను, వరోనెజ్ దక్షిణమునను 5 వ నాటి యుద్ధములో మన సైనికులు జర్మనుల నాపిరి. జర్మనుల పురోగమనము స్తంభించినది. జర్మనులు ఆత్మరక్షణము గావించుకొనవలసినవారైరి. మనసైనికు లిప్పుడు పట్టుదలతో మెల్లమెల్లగా శత్రువులను పశ్చిమమునకు నెట్టివేయుచున్నారు. జర్మనులు మందుగనులు నాటుచున్నారు. ముళ్ళతీగెలను అడ్డముగా పెట్టుకొనుచున్నారు. రోడ్లను తెగగొట్టుచున్నారు. ప్రతిరాత్రి పట్టణమును వారు బలపరుచుకొని, టాంకులను భూమిలో పూడ్చుచున్నారు. రెండు జనావాసములనుండి మనవారు వారిని తరిమివేయగా డాన్‌నదితూర్పుతీరమునందలి 8 జనావాసములో వారు రక్షణ లేర్పరచుకొనిరి. అక్కడినుండి గూడ వారు వెళ్లిపోవలసినవారైరి. అంతట వారు పశ్చిమతీరమునుండి టాంకులు పంపుటకుగాను వంతెనలను త్వరత్వరగా మరమ్మతుచేసిరి. కాని వంతెన లేర్పరుచుప్రయత్నమును సోవియటుసైనికులు భగ్నపరచుచున్నారు.

జర్మనుల ప్రయత్నములు భగ్నమైనవి

రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లువ్రాయుచున్నాడు:—

మాస్కో, జూలై 19:—

వరోనెజ్ ప్రాంతమునను, వరోనెజ్ దక్షిణమునను జర్మనుల పురోగమన మాగినది. జర్మనులు యిప్పుడు ఆత్మరక్షణోపాయములను అవలంబించుచున్నారు. డాన్ తూర్పుతీరమున జర్మనులబల మింకను బలీయముగా నున్నను, తమ టాంకులను, పదాతిసైనికులను రక్షించుకొనవలెనని వారు త్వరత్వరగా వంతెనలను మరమ్మతు చేయుచున్నారు. వరోనెజ్ ఉత్తరముగా యుద్ధము ప్రారంభించి రష్యావారిదృష్టి మరలింపవలెనని శుక్రవారంనాడు శత్రువులు ప్రయత్నించిరిగాని వారిప్రయత్నము భగ్నమయ్యెనని ప్రవదావిలేఖరి వ్రాసెను. కొన్నాళ్లక్రిందట వరోనెజ్ దక్షిణమున ప్రారంభమైన గొప్ప యుద్ధము లింకను జరుగుచునే యున్నది. మనవారు జర్మనులను గెండు గ్రామములనుండి వెడలగొట్టిరి. నిన గ్రామమునుండి యిపుడు వెడలగొట్టుచున్నారు. జర్మనులు డాన్‌నది పశ్చిమతీరమునకు పారిపోవలసిన వారైరి.

సోవియటు నష్టములు

ఆదివారము అర్ధరాత్రి సమయమున సోవియటు అధికారు లీ క్రిందివిధముగా ప్రకటించిరి:—

(4-వ పేజీచూడుడు)

'కైట్ బెలూనులు'



శత్రువిమానములు డైవుబాంబింగు (దగ్గరనుండి బాంబులు వేయుట) చేయుటకు వీలులేని విధమున బ్రిటను నౌకానావల సంరక్షణకై ఉపయోగింపబడుచున్న బెలూనులు. ఇవి స్థావరముగ ఈ నావలకు కొన్ని గజముల ఎత్తున నిలిపియుంచబడుచున్నవి.

ఈ జిప్పులో గొప్ప యుద్ధ సన్నాహములు

టోబ్రూకుపై బలమగు బ్రిటిషు విమానదాడి

వెట్రోలు నావ బ్రద్దలగుట

కెయిరో, జూలై 19:—

గొప్ప యుద్ధము ప్రారంభించ నుద్దేశ్యముతో జర్మనులు టారాకులను ఫిరంగులను సైనికులను ఇచ్చటి యుద్ధరంగమునకు జేరవేయుచున్నారని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాసెను.

అలామీన్ ప్రాంతములో ఉత్తరభాగమున మాత్రమే యుద్ధము కొంచెము ఎక్కువగా నున్నది. ఆస్ట్రేలియనులు ఒక్క అడుగైనను వెనుకకు వేయకుండ జర్మనులను నిలువరించిరి.

బ్రిటిషు ప్రకటన

కెయిరో, జూలై 19:—

ఆదివారం ఈ క్రింది బ్రిటిషుప్రకటన వెలువడినది:—

"అలామీన్ ప్రాంత ఉత్తరభాగమున మా సేనలు వెనుకకు తగ్గకుండ నిలువబడగలిగెను. మధ్యభాగమున రుస్వెయ్ సాట్ కొండ దారిగా బ్రిటిషుసేన కొంత ముందుకు పోయెను. దక్షిణభాగమునను మా సేన సంరంభము చూపి పైచేయి అనిపించుకొనెను."

ఉత్తర భాగము

రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలిసిన వివరములు:—

"శుక్రవారం ఆస్ట్రేలియనులు పట్టుకొన్న రెండు కొండలలో ఒకటి యగు టెల్ ఎల్ ముఖాదుకొండను ఆస్ట్రేలియనులు నేడు తిరిగి శత్రువును జడలగొట్టి పూర్తిగా స్వాధీనపరచుకొనిరి."

టెలెలెయిసా రైలుస్టేషను ఎవరిచేతిలో నున్నదో సరిగా తెలియటలేదు. ముఖాడు కొండపైన గల ఆస్ట్రేలియను పైనికస్థావరములపై జర్మనులు ఇటాలియనులు మాటి మాటికి దాడి గావించుచున్నారు. శనివార ముదయము 8 గంటలవరకు ఆస్ట్రేలియనులు శత్రువును ఒక్క అడుగైనను ముందుకు రానీకుండ నిలువరించిరి. ఇచ్చట పట్టుపడిన జర్మనుసైనికులను ఖైదీలుగా లారీలనిండుగా ఎక్కించుకొని వారు తీసికొని పోవుచున్నారు. శుక్రవారంనాడు టెల్ ఎల్ ముఖాడు కొండమీద ఆస్ట్రేలియనులను విశేషబలముతో జర్మనులు తరిమివేసిరి. కాని ఇంకను ముందుకు పోవుటకు శుక్రవారం సాయంత్రం వరకు చేసిన ప్రయత్నము సఫలము కాలేదు. శుక్రవారమురాత్రి ఆస్ట్రేలియనులు ఆకస్మికముగా విజృంభించి కొండను తిరిగి వశపరచుకొనగలిగిరి. కాని శనివార మునియము మరల శత్రువిజృంభణము పొడచూపెను. బ్రిటిషు పక్ష ఫిరంగిదళసైనికులు ఎత్తైన ప్రదేశముయొక్క మరునున లారీలనుండి దిగుచున్న జర్మనుసైనికులపై ఫిరంగిగుండ్లను విరామము లేకుండ ప్రయోగించిరి. కొన్ని జర్మను టాంకులు ఉత్తరముగా ముందుకు పోజూచెను గాని ఫిరంగిగుండ్లు ధాటికి ఆగలేక వెనుకకు వచ్చెను. ఫలితార్థమేమనగా ఇంతవరకు అనగా శనివారం ఉదయము వరకు ఆస్ట్రేలియను సేనను ఇతర బ్రిటిషు పక్ష సైనికదళములను జర్మనులు వెనుకకు నెట్టివేయగలుగలేదు. శుక్రవారంరాత్రి ఇటాలియను కాల్బలమునకు తీవ్రమైన నష్టము కలిగినట్లు తెలియుచున్నది.

ఇటాలియను కాల్బలమునకు సహాయముగా ఇప్పుడు ఇచ్చట జర్మనుమరఫిరంగిసైనికదళము పనిచేయుచున్నట్లునుఇంతవరకు మరఫిరంగులు లేనిచోట ఇప్పుడు శత్రువు మరఫిరంగులను చేర్చియుంచి ప్రయోగించుచున్నట్లును దక్షిణాఫ్రికాసైనికదళము నెప్పెను."

మధ్యభాగము

అలామీన్ ప్రాంత మధ్యభాగములో ఒకచోట భారతీయసైనికదళములు శత్రువును భేదించి సందుచేసికొనెను. ఆసందును విశాలపరచుప్రయత్నములో నిమగ్నమైయున్నవి.

దక్షిణభాగము

అలామీన్ ప్రాంత దక్షిణభాగమున విశ్రమించుచున్న జర్మనుల 19 వ తేలిక టాంకులదివిజను శనివారంరాత్రి మరల యుద్ధసన్నద్ధమైనది.

బ్రిటిషు ఫిరంగుల శ్రేష్ఠత

8 వ బ్రిటిషుసైన్యమున కింతవరకు పెట్టిన కోటవలె ఉపయోగపడినవి. అతి శ్రేష్ఠమైన ఫిరంగుల పంక్తులే. బ్రిటిషు టాంకులకు ఇవి ఎంతయు సహాయకారులుగా నుండెను. శత్రుసైనికులను చేరవేయు శకటములను, కాల్బలములను టాంకులను శత్రుఫిరంగుల గుండులను నెదరగొట్టుటలో ఈ ఫిరంగులు నిరంతరము పాల్గొనుచున్నవి. ఇదివలివరకు ఈజిప్టుపై శత్రుసైనికదాడులను ఆపియుంచినవియు, ఇప్పుడు ఈజిప్టులో శత్రువును కలవరపరచుచున్నవియు ఫిరంగులే. అలామీన్ ప్రాంతములో ఉత్తరమున కోస్తానుండి దక్షిణమునక్వాటరా పల్లపుభూమి వరకును, ఒక్కొక్క మారు యుద్ధము తేలిపోవుచున్నను ఒక్కొక్క మారు ఫిరంగియుద్ధములు జరుగుచున్నవి. ఆస్ట్రేలియనులు న్యూజీలాండు సైనికులు శత్రువీనలలో సందుచేసికొనగలిగిరి. జర్మను టాంకుల నష్టము విపరీతము. బ్రిటిషుటాంకుల నష్టము అత్యల్పము.

బ్రిటిషువారి సప్లయిల సమృద్ధి

ఎండ చాలా తీక్ష్ణముగానుండి ఉష్ణోగ్రతలకును వేడన కలిగించుచున్నను

(3-వ పేజీ చూడుడు)

టర్కీ సంరక్షణ సన్నాహములు

ముఖ్య ప్రదేశములను బలపరుచుచున్నారు

అంకారా, జూలై 19:—

వరోనెజ్ - ఆస్ట్రాఖాన్ - కూబిషెవ్ త్రికోణములో రష్యావారి కనేక మిలియనుల రిజర్వులు న్నవనియు, ఆయుధసామగ్రి పుష్కలముగాకల ఈ సైన్యముల దగ్గరకు మాత్రమే జర్మనులు వచ్చినారనియు టర్కీలో బాగుగా తెలిసినవా రనుచున్నారు. ఈజిప్టులో స్థితిగతులు చాల క్లిష్టముగా నుండిన జూన్ మాసములో టర్కీప్రజలెంతనిబ్బరముగా నుండిరో, రష్యాలో జర్మనులు ముందుకు చొచ్చుకొని వచ్చుచున్న ఈ సమయమునగూడ వారంత నిబ్బరముగానే యున్నారు. టర్కీవారు భయభ్రాంతులగుట లేదు. జర్మనులు కడుశీఘ్రముగా ముందుకు జరగుటచే, హాన్‌బక్ సేనయొక్క పార్శ్వములకు రష్యావారివల్ల ఉపద్రవ మేర్పడునను నమ్మకమే ఈనిబ్బరమునకు, ఈప్రశాంతిభావమునకు కారణము. తమదేశమువిూదికి జరుగుచున్నదానికి సన్నద్ధులగుటకై టర్కీవారు చురుకుగా గావించుచున్న సన్నాహము లేమియు తగ్గలేదు. ముఖ్యస్థలములయందలి రక్షణశ్రేణులను వారు నిరంతరముగా బలపరుచుచున్నారు.

రెండో రంగం

ప్రారంభించుటకు ఇదే మంచితరుణం

అమెరికా ప్రజల అభిప్రాయం

వాషింగ్టన్, జూలై 19:—

లండనులో అమెరికా ప్రభుత్వం సెలకొల్పుటకు ఉద్దేశించియుండు వార్తాప్రచార సంఘము అమెరికాలో యుద్ధకార్యము లేరీతిని నిర్వహింపబడున్నదనే సంగతిని దెలుపుటకు స్థాపింపబడును. ద్రవ్యోల్బణము రష్యా యుద్ధం రెండోరంగముయొక్క ఆవశ్యకత, విధ్వంసకులు విద్రోహుల గూర్చి చర్చలు మున్నగు విషయములగూర్చి యీ సంఘము ప్రచారము సాగించును.

జీవిత ఖర్చు విశేషముగా పెరిగిపోయియున్నందున యీ సమస్య నెదుర్కొనుటకు మార్గములు ప్రభుత్వ రూజువెల్టు అధ్యక్షుడు కాంగ్రెసుకు మరొక సందేశము పంపవలసియుండును. ఇతర విషయాలలో కూడా వారు తగు చర్యలు గైకొనవలసియున్నది. ద్రవ్యోల్బణమును అడ్డుటకు యుద్ధపరిశ్రమల మూలమున ప్రజలకులభించే అధిక ఆదాయముల మొత్తములను స్తంభింపజేయుటయే మార్గమని యోచింపబడుచున్నది. ఈసమస్యలను రూజువెల్టు అధ్యక్షుడు చురుకుగా పరిష్కరించుటకు పూనుకొందురని అభిప్రాయం కలదు.

రెండో యుద్ధరంగం ప్రారంభించుటకు యిదే సరియైన తరుణమని యిప్పుడు అమెరికా ప్రజలు అభిప్రాయములు దెలుపుచున్నారు. డాన్ నది పల్లపు భూమికిగాను జరుగుచున్న బ్రహ్మాండమగు పోరును అమెరికనులు అత్యంతశ్రద్ధతో గమనిస్తున్నారు. డాన్‌నది పల్లపుభూములలో యిప్పుడు ప్రారంభమైయున్న యీ మహాయుద్ధ ఫలితమును పైనవే ప్రపంచముయొక్క భవిష్యత్తుయావత్తూ ఆధారపడుననియు యీ యుద్ధజ్వాలలు యిప్పటికే కడు ఉగ్రముగా చెలరేగుచుండుటవల్ల రెండోరంగం ప్రారంభించి హిట్లరుకు వెనుకపోటు పొడుచుటకు దీనికంటె మించిన తరుణము వేరేయుండదని అమెరికా ప్రజలు అభిప్రాయము దెలుపుచున్నారు.

జెక్కు వైమానికులకు డా॥ బేన్సు ఉద్బోధ

లండన్, జూలై 19:—

డా॥ బేన్సుగారు పశ్చిమకాంటీలో నొక విమానాశ్రయమున జెక్కు వైమానికులను తనిఖీచేస్తూ రెండో యుద్ధరంగం విషయమై మాటలలో ప్రస్తావించిరి. తాను మళ్ళీ జెక్కువైమానికులను సందర్శించి తనిఖీచేయు పని యూరోపు ఖండంలో జరుగగలదనే ఆశతో నున్నానని.

బ్రిటిషురాయబారి యింకా కొందరు ఉన్నత జెక్కు వైనికోద్యోగులతో కలిసి డా॥ బేన్సుగారు వైమానికుల పేరేడుకు వచ్చిరి. కొందరు వైమానికులను డా॥ బేన్సుగారు పతకములను బహూకరించి జెక్కు వైమానికులు చేస్తున్న ఘనకార్యములను ప్రస్తుతించిరి.

గ్రీసురాజు లండనుచేరుట

లండను, జూలై 19:—

అమెరికాకు వెళ్లియుండిన గ్రీసురాజు జార్జిగారును గ్రీసు ప్రధానియును యీ వారాలండనుకు తిరిగి వచ్చారు.

స్టాలిన్‌గ్రాడ్

పారిశ్రామిక కేంద్రం

నాజీలా ప్రాంతాలకు వస్తే పెద్ద పోరాటం తప్పదు

లండను, జులై 18:—

'డెయిలీవారాల్డు' యిట్లు వ్రాయుచున్నది:—

స్టాలిన్ పేరుతో స్టాలిన్‌గ్రాడ్ అనబడే నగరమును 1918లో స్టాలిన్ నాయకత్వమున ఎర్రసైన్యము "శ్వేతుల" దాడినుండి జయప్రదంగా రక్షింపబడెను. ఆనగరమునకు ఇప్పుడే ప్రమాదం లేకపోయినా, అన్ని విషమసూచనలు ఆనగరంపైపుకే చూపుచున్నవి. వాన్‌బాక్ సేనాని డాన్‌నదిని దాటినాడే, అటుతర్వాత సహజాటంకమై యుండే నీ యూరపులోకెల్ల పెద్దనది వాల్గానది మీద డెల్టాకు 300 మైళ్ళలో, స్టాలిన్‌గ్రాడు ఉన్నది. యూరాల్సుకు ఇటుపైపున నుండే కడపటి ముఖ్యమైన్ నదీమార్గములకు స్టాలిన్‌గ్రాడు ఆయువుపట్టు.

రష్యను చక్రవర్తులకాలంలో దానికి జారిట్జిన అనిపేరు. అప్పుడది చిన్నపట్టణము. అపరిశుభ్రమైనది. కరయిండ్లు, కంకరలేని విధంగలది. వాల్గానదిమీది పడవలవాండ్లకు కల్లుఅమ్మేకొట్లతో నిండినది. అడవినుండినది మీద వచ్చేఅభివృద్ధి పొందని కలపవ్యాపారానికి సంబంధించిన రంపపుమిల్లులుండేవి.

తర్వాత ఆ పట్టణము పెద్దదైంది ఇప్పుడు స్టాలిన్‌గ్రాడుపారిశ్రామికకేంద్రము. వాల్గామీద నుండే పెద్దకేంద్రాలలో ఒకటి 4 లక్షల జనాభాగలది. స్టాలిన్‌గ్రాడు ట్రాక్టరు కర్మాగారములు దేశవ్యవసాయపునర్నిర్మాణమునందు ముఖ్యాంశముగా నున్నవి. ఆ ట్రాక్టర్లు దేశమంతటా వేలకొలది సమష్టి ప్రాంతములు, స్టేటు పొలములు అభివృద్ధి పొందుటకు అవకాశ మిచ్చినవి. అని సోవియటువర్ణన.

అందువల్ల ఇప్పుడు నాజీసేనలు డాన్ నదికి ఇంకా తూర్పుగా తోసుకొని వెళ్ళగలిగితే, స్టాలిన్‌గ్రాడు ముందర భయంకరమైన ప్రతిఘటన ఉండగలదనుట నిశ్చయము. అది నగరము మాత్రమే కాదు. ఒక ప్రధానలక్ష్యము.

చైనీయ విజయం

వెంచోను తిరిగి పట్టుకొనిరి

తూర్పుకోస్తాలో ముఖ్యమగు రేవుపట్టణము

మరి మూడు నగరాలుకూడ పట్టుకొనిరి

చుంకింగు, జులయి 19:—

ఆదివారం వెలువడిన జైనీయసైనిక ప్రకటన:—

"చైనా తూర్పుకోస్తాలో జెకియాంగు రాష్ట్రములో నున్న వెంచో రేవుపట్టణమును 17 వ తేదీ జపానువారిని జడలగొట్టి చైనావారు వశపరచుకొనిరి.

మరి 3 పట్టణములు ఫట్టుపడుట

వెంచోకు 10 మైళ్ల నైరృతిగా నున్న జాయనుగూడ చైనావారి వశమైనది.

కియాంగ్సీరాష్ట్ర తూర్పుభాగములో హోంగ్‌ఫెంగు గూడ వారి స్వాధీనమునకు వచ్చెను. ఈ నగరముపై వారు అకస్మాత్తుగా దాడి సాగించిరి. కనిచేత నగరమునకు నిప్పంటించి జపానువారు చైనాసేనను భేదించుకొని పారిపోయిరి.

హోంగ్‌ఫెంగు పరుగున నున్న ఇదమూంగులో గూడ ఇట్లే జరిగినది జపానుసేనలో సగముమంది నాశనమయ్యెను.

ఈనగరాలరాష్ట్ర దక్షిణభాగములో కూడా చైనావారికి పైచేయిగా నున్నది."

చైనీయులు కింకిపి స్వాధీనపట్టుకొనుట

కున్‌మింగ్, జూలై 18:—

కియాంగ్సీ జెకియాంగు రాష్ట్రాలపై జపానీయులపట్టును సడలించుటకు పోరాడుచున్న చైనీయసేనలు లించ్వాసుకు ఆగ్నేయంగా కింకియను పట్టణమును తిరిగి పట్టుకొనిరి. ఈ వార్త నేటి చైనీయయుద్ధ ప్రకటనలో తెలుపబడెను.

నైరృతి పసిఫికు రంగము

లండను, జూలై 20:—

"అన్ని ప్రాంతములలో పరిస్థితి సర్వమామూలుగానే జరిగినవి" అని నైరృతి పసిఫికులోని మిత్రసుండలి ప్రధాన కార్యాలయము ప్రకటన తెలిపినది.

మనస్తత్త్వము

వెల రు. 0-8-0. కర్త: వి. వి. లక్ష్మీనారాయణ, ఎం. ఏ., ఎన్నో పత్రికలలో కొనియాడబడిన పుస్తకము.

ఐదిళాంలు స్టాంపువిళ్లలు రు 0-9-0 లు పంపిన వారికి—పుస్తకవ్యాపారులు మంచి కమీషను. వివరాలు వెంటనే వ్రాయుడు.

మ్యూజిక్ సెంట్రలాంబాయ్స్ ఎం. ఏ., వెస్ట్యాడియా స్కూల్, కూం. నెం, మద్రాసు.

కావలెను

క్రొత్తదిగాని సెకండ్ హాండుగాని హోటల్ లేదా వర్టికల్ స్టీంబాయిలర్లు కావలెను. పూర్తివివరములతో వెంటనే వ్రాసుకొనుడు. బాక్సునెం. 195 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

నోటీసులు

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు

పాపల్ ఎం. పి. నెం. 3607 ఆఫ్ 1941.

వాదులు:—ఎలిసియన్ కంపెనీ లిమిటెడ్ (లిక్విడేషనులో నున్నది).

ప్రతివాదులు:—దాసరి సూరన్న, దాసరి మహాలక్ష్మి, దాసరి వెంకటరత్నం.

వాదులు ఫార్మపాపరిస్‌గా దావా చేయుటకు దరఖాస్తు చేసియున్నారనియు, సదరు పిటీషను 30-7-42 స్మాల్ కాజ్ కోర్టు రిజిస్ట్రారుగారియెదుట విచారణకై వాయిదా వేయబడినదనియు, ప్రతివాదులకు యిందుమూలమున తెలియజేయుచుమయినది.

రామానుజం & వెంకటశేషయ్య,
వాదులతరపు అడ్వకేట్లు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచరు

అర్డినరీ ఒరిజనల్ సివిల్ జూరిస్ డిక్షన్

ఓ. పి. నెం. 131 of 1942

1913 ఇండియన్ కంపెనీల ఆక్టు 7 విషయములోను హిందూస్థాన్ మ్యూచుయల్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, మచిలీపట్నం విషయములోను.

పిటీషనరు:-హిందూస్థాన్ మ్యూచుయల్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ తరఫున జనరల్ మేనేజరు తల్లాప్రగడ రామారావు.

ఇండియన్ కంపెనీస్ ఆక్టు 12-వ శెక్షనుక్రింద కంపెనీ మెమోరాండములో చేయబడిన మార్పులను భాయపరచుట. 1942 జూన్ 25-వ తేదీ కంపెనీవారిచే ఒక పిటీషను దాఖలుచేయబడినదనియు సదరుపిటీషను 20-8-1942 తేదీ చేంబర్సులో కోర్టు జరుపు జడ్జీగారిచే విచారింపబడునటులు డైరెక్టు చేయబడినదనియు యిందుమూలమున తెలియపరచడమైనది.

ఉద్దేశించిన మార్పులు:—

(1) కంపెనీ పేరు "దిహిందూస్థాన్ మ్యూచుయల్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్" బదులు "దిహిందూస్థాన్ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్" అని కంపెనీ మెమోరాండములో కంపెనీపేరు పేర్కొనబడిన చోటులం దెల్ల మార్పుట.

(2) కంపెనీ అసలు మెమోరాండములోని 5-వ పేరా బదులు దిగువ పేరా 5-వ దిగా చేర్చబడుట.

"5. దిగువ తెలిపిన ప్రకారము కంపెనీ మూలధనము 5 లక్షల రూపాయలు.

(ఏ) వాటా 1-కి రు. 25/-లు వంతున పదివేల వాటాలు - మొత్తము రు. 2,50,000/-లు.

(బి) వాటా 1-కి రు. 100/-ల వంతున రెండువేల వాటాలు - మొత్తము రు. 2,00,000/-లు.

(సి) వాటా 1-కి రు. 100/-ల వంతున అయిదువందల వాటాలు - ఇవి 4% రిడీమబిల్ ప్రిఫరెన్సు వాటాలుగ పరిగణింపబడుట."

పిటీషనులో కోరినప్రకారము ఉత్తరువు యిచ్చుటను గురించి యెవరైనను బలపరుపదలంచినగాని లేక ప్రతిఘటింపదలచిన గాని విచారణ సమయమున స్వయముగా గాని అడ్వకేటు ద్వారాగాని హాజరు కావలెను. పిటీషను నకలు కావలసినవారు నిర్ణీత రుసుమును దిగువ తెలిపినవారి వద్ద చెల్లించినచో సదరు నకలు సప్లయిచేయబడును.

వి. సుబ్రహ్మణ్యము,
పిటీషనరు తరఫు అడ్వకేటు, 1/44, రాయపేటహైరోడు, రాయపేట, మద్రాసు.

గమనింపు:—సదరు పిటీషను విచారణరోజున యెవరైనను హాజరు కాదలంచినచో, పైన తెలిపినవారికి, స్వయముగా గాని పోస్టు ద్వారా గాని తానట్లు చేయనుద్దేశించి యున్నట్లు తెలియపరచవలెను. సదరు నోటీసులో అతని పేరు, అడ్రసు, ఫరము అయినచో ఫరము యొక్క పేరు, అడ్రసు, వ్రాసి అతని సంతకము గాని, లేక ఫరము సంతకము గాని, లేక వారి అడ్వకేటు సంతకము గాని చేసియుండవలెను. సదరు నోటీసు స్వయముగా గాని పోస్టు ద్వారా గాని పైన తెలిపినవారికి 1942 ఆగస్టు 19-వ తేదీ మధ్యాహ్నము 3 గంటలకు దాటకుండ చేరునట్లు అందజేయవలెను.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆషాఢ శు॥ అష్టమి 1942 సం॥ జూలై 21 మంగళవారం

సూ॥ అస్త సా॥ 5-12 చి ప 10-11వర్జ్యం ప 3-33 మొ 5-5 కు.

శు॥ నవమి జూలై 22 బుధవారం

సూ॥ అస్త సా॥ 3-20 స్వా ప 9-12 వర్జ్యం ప 2-29 మొ 4-0 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ జూలై 20 తేది సోమవారము

వింతవాదము

సరియైనను కాకపోయినను గూడ, ప్రభుత్వపద్ధతుల సమర్థించుటయే తమపనియని, భారతవాణిజ్య సభ్యుడగు సర్ ఎ. రామస్వామి మొదలియారు గారు తలచుచున్నట్లున్నది. మొదలియారుగారు రిటీవల నీనగరమునం దుపన్యసించుచు, ఈ దేశమున మోటారు నిర్మాణపరిశ్రమను నెలకొల్పదలచిన భారతపారిశ్రామికులపై కొన్ని ఆరోపణలు గావించి, వారు తలపెట్టినది నిజమగు "దేశీయపరిశ్రమ" గాని "మోటారు నిర్మాణపరిశ్రమ" గాని కాదనియు అందుచే భారతప్రభుత్వమువారా పరిశ్రమను ప్రోత్సహింపకపోవుట బాగుగనే యున్నదనియు నుడివిరి. ఈ యారోపణలు ఎంతసత్యదూరమైనవో, సర్ ఎం. విశ్వేశ్వరయ్యగారు వెల్లడించినవివరములవలన ప్రజ లందర కీసరికి తెలిసియే యున్నది. రామస్వామి మొదలియారుగారు రిపుడు బొంబాయి యందు ప్రసంగించుచు, ఈ దేశమున పెద్దపరిశ్రమల నిపుడు ప్రారంభింపకపోవుటకు యుద్ధపరిస్థితులే కారణమనియు, ప్రస్తుత రాజ్యాంగచట్టము నందు విధింపబడిన అధికార పరిమితులుగాని, బ్రిటిషుపారిశ్రామికుల లాభములకు భంగముగలిగింపరాదను నుద్దేశముగాని కారణము గాదనియు నుడివిరి.

ఈ సందర్భమున రామస్వామి మొదలియారుగారి వాదము ఆశ్చర్యము గల్గింపక మానదు. యుద్ధపరిస్థితులను అవకాశముగ గొని ప్రతి దేశమును ఇపుడు తన స్వంతపరిశ్రమల ప్రోత్సహించుకొనుచున్నది. క్రొత్తపరిశ్రమల నెలకొల్పుకొనుచున్నవి. పారిశ్రామికముగ స్వయం సమృద్ధ మగుటకు ప్రయత్నించుచున్నవి. ఇందుకు నిదర్శనము కొరకు దూరము పోనక్కరలేదు. సంగ్రామారంభమునకు పూర్వము ఆస్ట్రేలియాయందు ఇనుమును తయారుచేసుకొను పరిశ్రమ లేదు. ఈ మూడు వత్సరములలోను, ఆస్ట్రేలియా ఇనుము పరిశ్రమను నెలకొల్పుకొని 20 లక్షల టన్నులకు పైగా ఇనుమును తయారుచేయుచున్నది. ఆస్ట్రేలియాలో ఇదవరకు మోటారు శకటముల నిర్మాణ శాలలుగాని విమాన నిర్మాణ శాలలుగాని లేవు. సంగ్రామము ప్రారంభమైనపిమ్మటనే ఆస్ట్రేలియనులు ఈ పరిశ్రమల నెలకొల్పుకొనిరి. ఇపుడా దేశమున సాలుకు 15 వందల విమానము లవరకు తయారగుచున్నవి. భారతదేశమున పెట్టి పరిశ్రమల నెలకొల్పుకొనుటకు గావింపబడినప్రయత్నములు ప్రభుత్వ వైఖరివలన నెటుల నెనుకపట్టినదియు తెలియనిదిగాదు. ముప్పదివత్సరముల క్రిందట నీ దేశమున నెలకొల్పబడిన ఇనుము పరిశ్రమయందు ఉత్పత్తి సంగ్రామారంభమునుండి నూటికి 25 వంతులకంటె హెచ్చలేదు. ప్రభుత్వమువారు తగు ప్రోత్సాహ మొసగి యున్నచో, ఈ దేశమున పరిశ్రమలస్థితి ఇటులుండునని యెవరైన చెప్పగలరా?

ఆస్ట్రేలియాకు ప్రతిబంధకములు గాని యుద్ధపరిస్థితులు, భారతదేశమునకు ప్రతిబంధకములయ్యె ననుట హాస్యాస్పదము. ఆస్ట్రేలియా ప్రభుత్వము కంటె, భారతదేశమునకు అధికమగు విదేశవాణిజ్య మున్నది. ఆ విధముగ విదేశములనుండి రావలసిన సొమ్మును, నూతన పారిశ్రామికయంత్రసామగ్రిని దిగుమతి చేసుకొనుట కుపయోగించినయెడల నీ దేశమున నిపు డెన్నియో పెద్ద పరిశ్రమలు నెలకొని యుండెడివి గావా! విదేశములనుండి, తయారైన సరకుల దిగుమతి చేసుకొనుటకుపయోగింపబడుచున్న నౌకలను యంత్రసామగ్రిని దిగుమతిచేయుటకుపయోగించినయెడల, నౌకాసౌకర్యములు కరవయ్యెడివి! విదేశీయ పారిశ్రామికుల పోటీ లేని ప్రస్తుత పరిస్థితులలో నీ కొత్తపరిశ్రమలను నెలకొల్పుకొనినయెడల, రక్షణసుంకములు గాని, ప్రభుత్వమునుండి ప్రత్యేక సౌకర్యములు గాని అవసరము లేకుండగనే ఆ పరిశ్రమలు స్థిరముగ పాదుకొనగల్గెడివిగాదా? బ్రిటిషు పారిశ్రామికులకు నష్టము గల్గింపరాదను భావము గాని, భారతమంత్రినుండి ఆక్షేపణలు గాని లేని యెడల, భారత ప్రభుత్వమువారి సమయమున పారిశ్రామికాభివృద్ధికి దృఢమగు విధానమును సాగింపకపోవుటకు గల ఇతరకారణము లేమియో మొదలియారుగారువివరించగలరా?

వ్యాఖ్యలు-విమర్శలు

—(*)—

"నాకా నిర్మాణాన్ని అభివృద్ధిచేయండి; మరింత అభివృద్ధిచేయండి."

బ్రిటిషుసామ్రాజ్యంలో యెక్కడబట్టి నా ఈమాటే వినబడుతుంది.

మనదేశం మాటో?

నావల మరమ్మతులతో మీరు తృప్తిపడండి అని డాక్టరు గ్రేడీగారు సలహా యిచ్చారు.

డాక్టరు గ్రేడీ గారు మనదేశస్థులు కాకపోవటంచాత వారికి మనఅక్కరలు తెలియకపోవచ్చు.

మన దేశస్థుడు, మనవాడు, భారతప్రభుత్వంలోని మనసభ్యుడు కూడా అదే సలహా యిస్తున్నాడే ఇందుకేమనాలి?"

బొంబాయిలో అఖిల భారత పత్రికా సంపాదకుల సమావేశంలో శ్రీ వాల్చంద్ హీరాచంద్ గారు పల్కిన మాట లివి.

* * *

యుద్ధం రావటంవల్ల ఆస్ట్రేలియా, కెనడా మొదలైన సామ్రాజ్యదేశాలకు లాభం కలిగింది.

యుద్ధానికి పూర్వంకంటె యుద్ధానంతరం ఈ దేశాల్లో పెద్ద పరిశ్రమలకు ప్రోత్సాహం కలిగింది.

భారతదేశానికికూడా యుద్ధంవల్ల పరోక్షంగాసైనా ఈలాభం కలుగుతుందేమో నని ప్రజలాశించారు.

భారత పారిశ్రామికాభివృద్ధికి తాము సంకల్పించుకున్న ప్లాను లన్నీ యుద్ధంవల్లనే కొనసాగలేదని వాణిజ్యసభ్యులు సర్. ఏ. రామస్వామిమొదలియారుగారు అంటున్నారు.

* * *

మన దేశస్థులే, అధికారపదవుల్లోవుండి మనదేశ భవిష్యద్వికాసాన్నంతా నిర్మించగలవారని ఎంచబడేవారే, ఇతరుల చెప్పచేతల్లో నడచుకోవటం మనజాతియొక్క దౌర్భాగ్యంగా తలపోస్తూవుంటాను అని శ్రీ వాల్చంద్ హీరాచంద్ గారన్నారు.

* * *

దేశీయ పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వంవారు తోడ్పడింది లేనిది, ఏవిధంగా తోడ్పడిం దీ చెప్పగలవారు భారత పారిశ్రామికులలో శ్రీ వాల్చంద్ హీరాచంద్ గారి కంటె అర్హులెవరున్నారు?

ఐనప్పటికీ భారత పారిశ్రామికాభ్యుదయాన్ని ఆశించడంలో జాతీయవాదుల కవ్వరికీ తప్పు తీసిపోయని సర్ రామస్వామిముదలియారు ప్రకటించుకున్నారు.

సర్ రామస్వామి ముదలియారుగారు ఆశించే పారిశ్రామికాభ్యుదయానికిన్నీ, శ్రీ వాల్చంద్ హీరాచంద్వంటి పారిశ్రామికులు ఆశించే పరిశ్రమాభివృద్ధికిన్నీ అసలు భావనలోనే భేదం వుండితీరాలి!

అహింసాత్మక ప్రతిఘటనకు సేనల ఉనికి అవరోధము కాదా?

కొన్నిప్రశ్నలకు గాంధిమహాత్ముని సమాధానము

స్వతంత్ర ఇండియా చైనాకు న్యాయం చేయించవచ్చును

బొంబాయి, జూలై 19:—

"సందర్భోచితమైన ప్రశ్నలు", అనే శీర్షికక్రింద గాంధీమహాత్ముడు నేటి హరిజనపత్రికలో ఈ క్రిందిప్రశ్నలకు జవాబు ఇచ్చినాడు:—

ప్రశ్నలు

1. ఒకటే ప్రదేశమున అహింసాత్మకమైన చర్య సాయుధదౌర్జన్యముచేత నిస్సారమొనర్పబడే, సాయుధ దౌర్జన్యముతో పాటు నడవడానికి వీలులేకపోతే, ఇండియాలో విదేశసేనల నుంపనిచ్చి, ఇక్కడినుండి వ్యవహరించినట్లయితే, దురాక్రమణను అహింసతో ప్రతిఘటించుటకు అవకాశ ముండగలదా?

2. ప్రస్తుత సందర్భములలో బ్రిటను, అమెరికాలవారు నడుపుచూ, వారిఅధికారం క్రింద ఉండే సైన్యబలముపైన ఇండియా స్వాతంత్ర్యరక్షణ ఆధారపడి యుండవలసివస్తే, యుద్ధకాలంలోనైనా ఇండియాప్రజలకు నిజమైన స్వాతంత్ర్య మనుభవిస్తున్నామనే భావము ఉండగలదా?

3. "సంధి" మరతు లెట్టివైనా, ఇండియా "రక్షణ" కొరకు ఆంగ్లో-అమెరికను సైన్యయంత్రమును పనిచేయనిస్తే, భారతీయులు ఈ దేశరక్షణ వ్యవహారములలో అనామకులుగానేయుండి, అన్యులక్రింద పనిచేయుటతప్ప, మరేవిధంగానైనా వర్తింపగలరా?

4. నైతిక దృష్టితోగాక, తాత్కాలిక రాజకీయ, తంత్రప్రయోజనము నుద్దేశించి మాత్రమే, ఇండియాలో తమసేనలనుంచి పెంచించుటకు అనుమతించునట్టి "సంధికి" బ్రిటిషువారు అంగీకరించినారనుకోండి ఆతర్వాత, వారు తిష్టవేసుకొని కూర్చున్నయెడల వారిని ఏవిధంగా తొలగింపవీలగును?

5. పై ప్రశ్నలలో ఒక సందర్భమున ఏర్పడగల పరిస్థితి తెలుపబడెను. అలాంటి పరిస్థితియే ఇండియాను "స్వతంత్రం"గా ప్రకటించి, ఇండియానుండి బ్రిటిషువారిని తరిమివేయుటకు ఆక్షిసునేసల ఇండియాలో ప్రవేశించుటకు అనుమతించు సంధిని సుబాసుబాబు జర్మనీ, జపానులతో చేసుకొంటే ఏర్పడదా? ఆ పరిస్థితికి, దీనికి సామ్యము లేదా?

6. మౌలానా సాహెబుగారు ఇప్పుడే తెలిపినట్లుగ "దేశరక్షణ యనగా సాయుధ రక్షణమాత్రమే"యని కాంగ్రెసు భావించుచున్నట్లయితే బలవంతుడైన దురాక్రమణదారుని గట్టిగా సాయుధముగా ప్రతిఘటించుటకు ఇండియాకు "స్వతంత్రం"గా సంపత్తి లేదు. కాబట్టి ఇండియాకు నిజమైన స్వాతంత్ర్యం ఉండడానికి వీలున్నదా? కేవలం సాయుధరక్షణగురించే ఆలోచించేయెడల, 4 వేలమైళ్ల కోస్తాతో, నాకాదళము, నాకా నిర్మాణపరిశ్రమ లేని ఇండియా స్వతంత్రంగా ఉండగలదని అనుకొనవచ్చునా? మాటవరసకు ఈ ఒక్కసంగతే ప్రస్తావించినాము.

7. బ్రిటిషువారు ఇండియాను "స్వతంత్ర దేశమని ప్రకటించినా, నేడు చైనాకు ఇండియా ఎట్టి వస్తు సహాయము చేయగలదు?

గాంధీ మహాత్ముని జవాబులు

పై ప్రశ్నలకు వరసగా గాంధీ మహాత్ముడు ఈ క్రిందివిధంగా జవాబిచ్చినాడు:—

హద్దు పద్దులు

1. మొదటి ప్రశ్నలో ఎత్తి చూపింపబడిన లోపము లేదని అనడానికి లేదు. ఆ సంగతిని నేను ఇంతకుముందే ఒప్పుకొనియున్నాను. మిత్రమండలి సేనలు ఇండియాలో నుండుటను స్వతంత్ర ఇండియా సహించుట దేశానికి గల హద్దుపద్దులను ఒప్పుకొన్నట్లగుచున్నది. దేశమంతా అహింసాత్మకంగా ఎప్పుడూ ఉండలేదు. ఉన్నదని ఎప్పుడూ చెప్పలేదు. ఏ భాగం అహింసాత్మకంగా నున్నదో నికరంగా చెప్పడానికి వీలులేదు. దండెత్తిన బలిష్ఠమైన సైన్యాన్ని ఎదుర్కొనుటకు అవసరమైన బలవంతుల అహింసను ఇండియా ఇంతవరకు ప్రదర్శించలేదనిమాత్రము నిష్కర్షగా చెప్పవచ్చును. ఆ బలమును మనము అభివృద్ధిచేసికొని యుంటే, మనం మన స్వాతంత్ర్యాన్ని చిరకాలం క్రిందనే సంపాదించుకొని యుందుము. ఇప్పుడు ఇండియాలో సేనలను ఉంచుప్రశ్న రానేరాదు. ఇప్పటి కోరిక కొత్తరకము దనే సంగతి మరచిపోకూడదు. ఈ కోరిక స్వతంత్రఇండియాకు అధికారమును బ్రిటను ఇచ్చివేయవలెననే కోరికగాదు. ఆ అధికారమును బ్రిటను ఇచ్చివేయ దగిన పార్టీలేదు. బలము నిచ్చు ఏకమత్యము మనకులేదు. అందువల్ల మనము ప్రదర్శింపగల బలముపైన ఆకోరిక ఆధారపడలేదు. బ్రిటను న్యాయంగావర్తిస్తే, అన్యాయవర్తనయొక్క ఫలితాలను అన్యాయం పొందిన పక్షం భరింపగలదా లేదా యనే సంగతితో అవసరంలేకుండా, బ్రిటను న్యాయంగా వర్తించవలెనని కోరిన కోరికమాత్రమే అది. బ్రిటను తానులాగుకొన్న ఆస్తిని, అట్లు లాగుకొనుట తప్పుకాబట్టి, నష్టపడినవారికి ఆఆస్తినితిరిగిఇచ్చివేయునా? అనేదే ప్రశ్న. ఆఆస్తిని తిరిగి యిచ్చివేస్తే, నష్టపడినవారు ఆ ఆస్తిని స్వాధీనంలో వుంచుకొనగలరా లేదా అని ఆలోచించడం బ్రిటనుకు సంబంధించినదిగాదు. అందువల్లనే ఈ సందర్భంలో అరాచకమనే మాటను నేను వుపయోగించక తప్పనిదికాదు. బ్రిటను ఈ మహానీతివంతమైన కార్యాన్ని చేస్తే బ్రిటనుకు విజయం తప్పకకలిగే నైతికహోదా కలుగుతుంది. ఇండియాపోయిన తర్వాత బ్రిటనుకు యుద్ధంచేయవలసిన కారణమేమైనా ఉంటుందా అనే సంగతిని నేను ఆలోచించ నవసరం లేదు. ఒడ్డినది ఇండియా యైతే, బ్రిటిషుగౌరవముకాకపోతే, మనకు ఆపద్గతి తెలియగలదు. అప్పుడు నా కోరికలోని బలము పోతుంది గాని న్యాయం పోదు. సంగతి సందర్భాలిట్లున్నందున, నా నిజాయితీ, మర్యాదలవల్ల, ఈ ఎత్తిచూపిన లోపమునకు నేను ఏర్పాటు చేయవలసియున్నది. మిత్రమండలి సేనలు ఉపసంహరిస్తే, వారి పరాజయము నిశ్చయమయినట్లయిన, నేను వారిని ఉపసంహరించమని కోరుట తప్పుడుకోరిక యని తోసివేయతప్పదు. సందర్భముల బలిమివల్లనే ఈ కోరిక ఉద్భవించినది. దానితో పాటు అందులోని లోపమున్నూ తత్పన్నమైనది. ఇండియాలో మిత్రమండలి సేనలు వ్యవహరించుచుండగా, యిప్పుడు ఇంచుమించు లేనట్లే, దురాక్రమణను అహింసాత్మకంగా ప్రతిఘటించుటకు అవకాశముండదు. ఏలనగా, మనమీద సంపూర్ణాధికారము అనుభవిస్తూ ఆ సేనలు యిక్కడ ఉన్నవి. నా కోరిక ప్రకారము, ఆ సేనలు దేశం విధించిన మరతుల ప్రకారము వ్యవహరించును.

స్వాతంత్ర్యానికి అడ్డంకు యుండదు

2. ఇండియా స్వతంత్రదేశమని బ్రిటను చేసే ప్రకటన నిజాయితీతో కూడినదైతే, ఈ సేనలు ఏ స్వరూపముననున్నా, అందువల్ల నిజమైన స్వాతంత్ర్య భావము అణచుటకు కారణము నాకేమీ కనిపించుటలేదు. గత యుద్ధంలో ఫ్రాన్సులో ఇంగ్లీషుసేనలు వ్యవహరించు చుండినప్పుడు ఫ్రెంచివారు వేరేవిధంగా భావించారా? నిన్నటి నా యజమాని నాతో సమానుడై, నా యింట్లో నా మరతుల మీద ఉంటే, అతడు ఉండినంత మాత్రాన నా స్వాతంత్ర్యము కొరతబడదు. సరిగదా, నా అనుమతిపై అతడుండుటవల్ల నేను లాభం పొందవచ్చును.

3. నా స్కీములో ఆశించిన ప్రకారము ఈ సేనలు మనదేశరక్షణకుగాని, మనకరరక్షణకుగాని అవసరము లేదు. వారు ఈ దేశంనుండి పూర్తిగా వదిలిపెట్టిపోతే మనం ఏదోవిధంగా గడుపుకొనగలమని అనుకొంటున్నాము. మనం మన దేశాన్ని అహింసాత్మకంగా రక్షించుకొనవచ్చును. అదృష్టం మనకు అనుకూలించినట్లయితే మిత్రమండలి ఉపసంహరించిన తర్వాత జపానువారికి ఈ దేశాన్ని పట్టుకొనడానికి వీలు వేమీలేదని తోచవచ్చును. వారినిక్కడ నడ్డంటున్నారని తెలుసుకొని వారు వెళ్లిపోవచ్చును. మిత్రమండలివారు స్వయంగా, క్రమంగా గాని లేదా నిర్బంధంగా గాని ఉపసంహరించినతర్వాత ఏమిజరుగునోయని చేసే సూచనలే ఇవి.

4. వారు, ఎక్కువగా బ్రిటిషువారు, నిజాయితీతో వర్తిస్తారని మనం భావిస్తాము. అప్పుడు వచ్చే ప్రశ్న వారిని తొలగించడం కాదు. వారు ఇచ్చిన మాటను నిలబెట్టుకొనుట అవుతుంది. వారు నమ్మకద్రోహముచేస్తే, మనము వారిచేత వారిమాటను నిలబెట్టుకొనునట్లుచేయుటకు మనకు తగినంతబలము అహింసాత్మకమైనదిగాని, దౌర్జన్యయుతమైనదిగాని యుండవలెను.

5. ఈ అయిదవ ప్రశ్నలో ఊహించిన సందర్భములకు దక్షిణ, ఉత్తర ధ్రువములకు ఉన్నంత భేదము నిశ్చయంగా ఉన్నది. నా కోరిక ఇప్పుడు అధీనంగలవానికి సంబంధించినది; అధీనందారుని తరిమివేయడానికి సుబాసుబాబు జర్మనుసేనలను తెస్తాడు. ఇండియాను దాస్యంనుండి తప్పించే బాధ్యత జర్మనీకి లేదు. అందువల్ల సుబాసుబోసు చేసేపనివల్ల ఇండియా పెనంనుండి పొయ్యిలోకి పడుతుంది. విభేదము స్పష్టపడిందని ఆశిస్తాను.

(6) ఏదేశమైనాసరే సైన్యం, ఆయుధములు లేకుండా తన్నుదాను రక్షించుకొనగలదని నా అభిప్రాయము. మౌలానా సాహెబుకు ఆ అభిప్రాయంలేదని భాగా తెలిసిన సంగతే. దేశాన్ని అహింసాత్మకంగా రక్షించుకొనుట సాధ్యమవుననే అభిప్రాయంపైన నా కోరిక ఆధారపడియున్నది.

(7) మిత్రమండలి వారికి మంచిదని తోచినంతసహాయమును ఇప్పుడు ఇండియా ఇచ్చుచున్నది. ఆ సహాయము అలక్ష్యంగా, ఆలోచన రహితంగా నున్నది. చైనాకు అవసరమగు వస్తువులను, మనుష్యులను స్వతంత్ర ఇండియా పంపగలదు. ఆసియాలో ఇండియా కూడ ఒక భాగం కాబట్టి, చైనాతో ఇండియాకు సమానాశయ వాంఛితములున్నవి. మిత్రమండలివారు అట్లు కాదు. వాటిని వారు వినియోగించుకొనజాలరు. చైనాకు న్యాయంచేయవలసిన దని జపానును స్వతంత్ర ఇండియా ఒప్పించ గలదేమో, ఎవరికి తెలుసు?

ఆంధ్ర, తమిళ కాంగ్రెసు కార్యసంఘ సమావేశాలు

మదరాసు, జూలై 19:—

తమిళ కాంగ్రెసు కార్యసంఘం ఇదివరలో దెలుపబడినట్లు ఆగస్టు మొదటివారంలో గాక అ. భా. కాం. సంఘ సమావేశానంతరం జరుగుతుంది. అప్పుడు రాష్ట్రకాంగ్రెసు సంఘసభగూడా జరుపబడుతుంది.

మద్రాసు పారిశ్రామిక సంఘం

మదరాసు, జులయి 20:—

మద్రాసు పారిశ్రామికసంఘమునకు జిల్లా మ్యూజియములు ప్రతినిధులుగా శ్రీ యం. బాపిరెడ్డు, శ్రీ యస్. యస్. పళనియప్ప ముదల్యారు, శ్రీ కే. కృష్ణస్వామిగారలును, పెద్దపరిశ్రమల ప్రతినిధులుగా శ్రీ సి. సూర్యనారాయణమూర్తి (బెజవాడ) శ్రీ బి. ఆర్. గోవిందరాజులు (కోయంబుత్తూరు) శ్రీ టి. సూర్యనారాయణ (బందరు) గారలును, గృహపరిశ్రమల ప్రతినిధులుగా శ్రీ కే. వి. రత్నం, (శొంఠేను కళాలు) శ్రీ కె. శాస్త్రిలు, (ఆటవస్తువులు) గారలును యెన్నుకొనబడిరి. వీరు మూడుసంవత్సరములు సభ్యులుగ నుందురు.

హిందు ధర్మాదాయాల బోర్డు కమిషనరు పర్యటన కార్యక్రమం

హిందూ ధర్మాదాయముల బోర్డుకమిషనరు పురాణపండా శ్రీ మేశ్వరరావుగారు యీదినువరీలి సంచారం చేయుగురు:— జులయి 18 తిరువన్నామలై నిచి 19 మదమదరాసు, 20 తెనాలి, 22 గుంటూరు, 24 కోటప్పకొండ, 25 మాచెర్ల, 26 గుంటూరు, 27 బెజవాడ, 29 ఏలూరు, 30 రాజమండ్రి, ఆగస్టు 1 మదరాసు 11 తిరువన్నామలై.

ఇండియా బ్రిటనుపద్ధతి మారదు

వార్ధాతీర్మానంవై బ్రిటిషుపత్రికల వ్యాఖ్యలు

కాంగ్రెసునిజస్థితిని గమనించుట లేదని అమెరికా పత్రికలవ్యాఖ్యలు

(ప్రత్యేకనిలేఖిని)

లండను, జూలై 19:—

"వార్ధాతీర్మానమువల్ల ఇండియాలో బ్రిటనుదొరతనమువారి పద్ధతి మారదు" అని లండనులో చాలా పత్రికల రాజకీయనిలేఖకులు వ్రాశారు.

డెయిలీహెరల్డు:—"వార్ధా తీర్మానమువల్ల ఇండియాలో బ్రిటనుదొరతనమువారి పద్ధతి మారదనుట నిశ్చయమే."

టైముఅండుటైడు:—వార్ధాలో చేయబడిన యీపెద్దతీర్మానమునంతను చదివితే నిద్రలోనే నడిచే అలవాటుకల మనుష్యునకు యేదో వకకలవచ్చినప్పుడు వానికి శరీరము మీద ప్రజ్ఞ లేకుండానే వాడు కొన్ని పనులను చేస్తూవుంటాడు. ఈతీర్మానముకూడా అటువంటి పనిలాగే కనబడుతూ వున్నది.

స్పెక్టేటరు:—"క్రిప్సుగారు ఇండియా వెళ్లినపుడే జపానువారు ఇండియామీదికి యుద్ధానికి వచ్చేలాగు కనబడ్డది. అపుడు కాంగ్రెసునాయకులందరున్నూ గాంధిగారున్నూ కూడా చాలా ఆందోళనమును కనబరిచారు. ఇపుడు కాంగ్రెసువారు దీనిని పరిచి ఆలోచిస్తున్నట్లే కనపడుటలేదు."

న్యూ స్టేట్సుమెను శేషము:— "కాంగ్రెసువారు రాజకీయములతో ఆడుకుంటున్నట్లున్నది. ఈ తీర్మానముయొక్క నిజమైన అభిప్రాయము మాకు తెలియడమేలేదు. తమ బాధ్యతను గుర్తించినవా రెవరు యిటువంటి తీర్మానమును చేయరుగనక దొరతనమువారు దీనిని తిరస్కరించవలెను. కాంగ్రెసునాయకులందరినీ దొరతనమువారు జైలులో పెడితే కాంగ్రెసునాయకుల కిప్పుడు కలిగిన విషమస్థితి తొలగిపోతుందనే అభిప్రాయముతోనే వారిప్పుడు సత్యాగ్రహమును జరుపదలచినట్లు కనబడుతూవున్నది. ఈలాగుచేయడము క్షమించడానికి వీలులేని అపరాధమే.

జిన్నాగారుకూడా కాంగ్రెసునాయకులవలెనే బాధ్యతను గుర్తించకుండా మాట్లాడుతున్నారు. కాంగ్రెసువారిమీదను, హిందువులమీదను పగసాధించడమే జిన్నాగారి ప్రపంచమైనట్లు కనబడుతున్నది. గొప్పగొప్ప సమస్యలనుగురించి జిన్నాగారుకూడా ఆలోచించుటలేదు.

అమెరికా పత్రికల వ్యాఖ్యలు

న్యూయార్కు, జూలై 17:—

మొత్తముమీద అమెరికా సంయుక్తరాష్ట్రాలలోని పత్రికలన్నీ భారతదేశ స్వాతంత్ర్యముపట్ల సానుభూతిని తెలిపాయిగాని వార్ధా తీర్మానములలోని మరతులు కొనసాగుటకు వీలుకానివని వ్రాశాయి. "ఇండియాలో ప్రభుత్వాధికారమును వహించుటకు తగిన ప్రభుత్వసంఘము యేర్పడకమునుపే బ్రిటిషువారు ఇండియాలో ప్రభుత్వాధికారమును వదలవలెనని వార్ధా తీర్మానములోవున్నది. యథార్థస్థితి తెలిసినవారిటువంటిసూచనను చేయుట మిక్కిలి అనుచితము.

అమెరికా పత్రికల విమర్శలు ఈ క్రింది ధోరణిలో నున్నవి:—

ఇండియామీదికి దండెత్తుటకు జపానువారు సిద్ధముగా వున్నారు. వారితో యుద్ధము చేయుటకు కాంగ్రెసువారు తగిన యేర్పాటులను చేయుట యిప్పుడు ముఖ్య కర్తవ్యమై వున్నది వారాలాగు చేయుటలేదు. ఇండియాలో కాంగ్రెసువారు గొప్ప యెత్తున సమష్టిసత్యాగ్రహమును ప్రారంభించిన యెడల యీ యుద్ధములో చీనాకు గొప్ప ప్రమాదము విధిగా కలుగుతుంది. ఇప్పుడు ఇండియానుంచే చీనాకు అధికమైన సహాయము లభిస్తున్నది. ఇండియాలో సత్యాగ్రహము ప్రారంభమయితే దీనికి విరోధము కలుగుతుంది. అమెరికాదేశీయులందరు చీనాదేశస్వాతంత్ర్యమునకు భంగము కలుగగూడదని ముఖ్యముగా కోరుతున్నారు."

సర్ ఫిరోజఖాను నూనుగారి నిరసన

ఢిల్లీ, జూలై 19.—

రాజప్రతినిధి కార్యసంఘములో యిప్పుడు దేశరక్షణ శాఖాసభ్యుడుగావున్న సర్ ఫిరోజఖాను నూనుగారు వార్ధా తీర్మానమును తీవ్రముగా నిరసిస్తూ యీలాగు చెప్పారు.

"ఇటువంటి యుద్ధసమయములోనే ఇండియాలో బ్రిటను దొరతనమువారి రాజ్యాధికారము తొలగవలెనని గాంధిగారు కోరుటవలన గాంధిగారి నిజాభిప్రాయ మిప్పుడు లోకానికి బాగా వెల్లడిఅయినది. ఇండియాలో హిందువులరాజ్యము నేర్పరచవలెనని దొరతనమువారిని నిర్బంధించుటయే గాంధిగారి ముఖ్యోద్దేశము. దొరతనము వారిని బహిష్కరించి తన కార్యమును సాధించవలెనని గాంధిగారు కోరుతున్నారు. ఇప్పుడు ఫాసిస్టులున్ను, స్టేటేటరులున్ను దయాదాక్షిణ్య

(4-వ పేజి చూడుడు)

టెండరు

దిగువ తెలిపిన పనులకు టి. టి దేవస్థానముల కమీషనరుగారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు నిర్ణీత ఫారములలో సూపరింటెండెంటుగా పంపవలెను. సదరు ఫారములు డివిజనల్ యింజనీర్ గారి ఆఫీసులో దొరకును. 27-7-42 సాయంత్రము 5 గం. వరకు టెండర్లు తీసికొనబడి 28-7-42 మధ్యాహ్నము 3 గం.కు తెరవబడును. ప్రతి టెండరుతోను అయా టెండరు ఎస్టిమేటు మొత్తములో 5% డిపాజిటుగా చెల్లించవలెను. మిగతా టెండరు మరతులు, స్లాములు, ఎస్టిమేట్లువగైరా తిరుపతిలోని డివిజనల్ యింజనీర్ గారికి ముందుగా జవాబు కొరకు స్టాంపులతో వ్రాసికొని, వారిఆఫీసునందు చూచుకొనవచ్చును.

(సం.) సి. అన్నారావు,
9-7-42. for Commissioner

పనుల జాబితా

(1) 1352 ఫసలీ-రథోత్సవమునాడు శ్రీ వేంకటేశ్వరస్వామివారి రథమును లాగుటకు మనుష్యులను సరఫరాచేయుట - స్కేల్ ప్రావిజను రు 400 లు (డిపాజిటు రు 100 లు)

(2) 1352 ఫసలీ-రథోత్సవము నాడు త్రంరెడ్డి పనికి మనుష్యులను సరఫరా చేయుట - స్కేలుప్రావిజను రు 38-6-0 లు డియ్యము 180 శేర్లు.

(3) తిరుమలైవద్ద అదనముగా నీటిసరఫరా యేర్పాట్లు చేయుటకు (తాత్కాలికముగా చలిపందిరి) యెస్టిమేటు రు 165 లు

(4) తిరుమలైలో శ్రీవారి బ్రహ్మోత్సవ సందర్భమున అలంకారములు మొదలయినయేర్పాట్లు గావించుట - యెస్టిమేటు రు 130 లు.

(5) తిరుమలైలో ఎన్. ఎం. ఆర్. సి. బ్లాకు, ఎన్. ఎం. షెడ్డు, మేదరమంటపం బ్లాకులకు సాలుసరి మరమ్మతులుచేయుటకు యెస్టిమేటు రు 150 లు.

(6) తిరుమలతిరుపతిలో డివిజనల్ మెడికల్ ఆఫీసరుగారి నివాసగృహములు, డిస్పెన్సరి, ఆపరేషన్ థియేటరు, ఎమర్జన్సివార్డు మొదలయిన బిల్డింగులకు సాలుసరి మరమ్మతులను చేయుట-యెస్టిమేటు రు 150 లు.

(7) తిరుమలైనుండి తిరుపతి డివిజనల్ ట్రెజరీ-హుజూర్ ఆఫీసుకు ముల్లెలు చేర్చుటకు-యెస్టిమేటు రు 65 లు.

(8) ఆలయములలోని పందిళ్లకు అలంకారములు, స్లోబులు వగయిరా అమర్చుటకు యెస్టిమేటు రు 70 లు.

(9) తిరుమలైలో పల్లకి పాయఖానాలన్నిటికి సాలుసరి మరమ్మతులు చేయుటకు యెస్టిమేటు రు. 125/-

(10) తిరుమలైలోని గోశాల, పశువుల బిల్డింగులకు తాత్కాలికముగా పార్టిషనులు యేర్పరచుటకు-యెస్టిమేటు. రు. 84/-లు

(11) ఆళ్వారుచెరువుగద్ద టి. బి. ఆర్. సి. సి. నివాసగృహములకు ఆళ్వారుచెరువుకు యెదురుగా నున్న రేకుషాకాలకు సాలుసరి మరమ్మతులు చేయుట - యెస్టిమేటు రు. 155/-లు.

(12) తిరుమలైలో బ్రహ్మోత్సవ సందర్భమున గోగర్భము బ్లాకు యెదురుగా తాత్కాలికముగా యాత్రికుల పాకాలు వేయుట-యెస్టిమేటు రు. 300/-లు.

(13) తిరుమలైలో శ్రీవారి బ్రహ్మోత్సవ సందర్భమున ఆలయపు ఆవరణలో చిల్లర మరమ్మతులు చేయుటకు-యెస్టిమేటు రు. 450/-లు.

(14) తిరుమలైలో బి. కే. ఆఫీసు, యెక్స్‌క్యూటివ్ ఆఫీసు మొదలైన బిల్డింగులకు సాలుసరి మరమ్మతులుచేయుట-యెస్టిమేటు రు. 50/-లు.

(15) తిరుమలై శ్రీవారి ఆలయములో పడికావలికి వెనుక ప్రక్కనున్న మంటపమునకు సున్నమువగైరా కొట్టి శుభ్రపరచుటకు యెస్టిమేటు రు. 140/-.

(16) తిరుమలైలో బ్రహ్మోత్సవ సందర్భమున తాత్కాలికముగా తడికెలపాకాలు పార్టిషనులు కట్టుటకు-యెస్టిమేటు రు. 350/-.

(17) తిరుమలైకిపోవు రస్తా పొడుగున మంటపములు, బాణాలు, నీటిపాకాలు మొదలైన వాటికి సాలుసరి మరమ్మతులు చేయుటకు-యెస్టిమేటు రు. 170/-.

(18) తిరుమలైలో గోశాల, గోశాల సూపరింటెండెంటుగారి నివాసగృహములు మొదలైనవాటికి సాలుసరి మరమ్మతులు చేయుటకు-యెస్టిమేటు రు. 100/-.

(19) ఆర్. సి. సి. డోలిమంటపంబ్లాకు సబ్‌స్టేషన్, ఆర్. సి. సి. బ్లాకు సబ్‌స్టేషన్, యెలిమెంటరీ స్కూలు, రేకులపాకామొదలైన వాటికి సాలుసరి మరమ్మతులు చేయుటకు-యెస్టిమేటు రు. 170/-.

(21) తిరుమలైలో తాత్కాలికముగా తడికెల బసోలేషన్ షెడ్ కట్టుటకు - యెస్టిమేటు రు. 80/-.

(22) తిరుమలైలో అదనముగా తాత్కాలికపు తడికెల పాకాలు నిర్మించుటకు యెస్టిమేటు రు. 760/-.

(23) తిరుమలైలో శ్రీవారి బ్రహ్మోత్సవసందర్భమున అదనముగా కన్సర్వెన్సీ సిబ్బంది, శానిటరీ మొదలైన వస్తువులు సప్లయి చేయుటకు-యెస్టిమేటు రు 1780/-.

(25) దేవస్థానము పిఠాపురం సత్రము మొదలయిన బిల్డింగులకు సాలుసరి మరమ్మతులుచేయుట-యెస్టిమేటు రు 185 లు.

(26) తిరుమలైలో ఆళ్వారుచెరువుకు యెదురుగా తాత్కాలికపు పాకా నిర్మించుట-యెస్టిమేటు రు 110 లు.

(27) తిరుమలై గ్రామములోని కీగులకు రుమ్మతులు-యెస్టిమేటు రు 740 లు.

(28) తిరుమలైకిపోవు యేనుగుల దారి మరమ్మతుచేయుట యెస్టిమేటు రు 93 లు

(29) తిరుమలైలో శ్రీవారి రథమునకు మరమ్మతులుచేయుట-ఎస్టిమేటు రు 400 లు.

(30) 1352 ఫసలీ శ్రీవారి బ్రహ్మోత్సవ సందర్భమున పాకాసామానులు సప్లయి చేయుట-యెస్టిమేటు రు 610 లు.

(31) తిరుమలైలో టి. పి. ఎం. హెల్తు ఆఫీసరుగారి ఆఫీసు మొదలయిన బిల్డింగులకు సాలుసరి మరమ్మతులుచేయుట-యెస్టిమేటు రు 440 లు.

(32) తిరుపతిలో తిరుపతి ఈస్టు లైట్వే స్టేషన్ శాంపాండు, ఎస్. సి. సి. లలో తాత్కాలికముగా పాకాలను వేయుట-ఎస్టిమేటు రు 37 లు.

(33) పెన్నబాదుపేట, శివగిరి చెరువు కట్ట మొదలయినవాటికి మరమ్మతుచేయుట-యెస్టిమేటు రు 440 లు.

సంధ్యాలప్రాంతమున బాంబుప్రయోగం

—(:)—

గ్రామకలహముల పరిణామం

సంధ్యాల, జూలై 17:—

యీ తాలూకాయందలి పెపరాయి గ్రామమున ఒకబాంబు పగిలినట్లుగా రిపోర్టు కాబడినది.

ఆ గ్రామమున చాలాకాలమునుండి పార్టీ సన్నపనియు, ఒకభూస్వామియనుశ్రీయుతే సంగారెడ్డి అనువారు ఆదివారం రాత్రి దాదాపు 8 గంటలకు యింటి బయట కాళ్లు కడుగుకొనుచుండగా ఎవరో అతనిపై దేశించి ఒక బాంబును విసరివేసినియు, అది సరిగతప్పి ప్రక్కగా కొంత దూరమున పడి ప్రేలెననియు, ఆ సమయమున యింటివాకిటిలో కూర్చొనియుండిన శ్రీ రంగారెడ్డిగారి భార్యకు పగిలిన బాంబుముక్కలు తగిలి చేతికి స్వల్పగాయ మేర్పడిన దనియు రిపోర్టు చేయబడినది.

ఆవార్త దెలిసినవెంటనే సంధ్యాల సర్కిల్ పోలీసుయిన్స్పెక్టరు అనుశ్రీయుత సి. రామస్వామినాయుడుగారు గ్రామమును దర్శించి విచారణల జరిపిరి. కర్నూలుజిల్లా సూపరింటెండెంటు గారును, సంధ్యాల పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటుగారును ఆగ్రామమున కరిగి విచారణ గావించిరి. ఆ సందర్భమున అనుమానమున్నటుల దెల్పబడినవారు ఆ గ్రామమునుండి పరారియై యున్నట్లుగా దెలియనగుచున్నది.

మిగత విచారణ గావింపబడుచున్నది. బాంబుముక్కలుగా దెల్పబడినవి మద్రాసు కెమికలు ఎగ్జామినరుగారికి పరీక్షార్థము పంపబడినవి.

ఈజిప్టు యుద్ధము

(1-వ పేజి తరువాయి)

బ్రిటిషువారికి మంచినీరు పెట్రోలు ఆహార పదార్థములు కొల్లలుగా నున్నవి.

జర్మనుల ఇబ్బంది

అలామీన్ ప్రాంతములో వివిధదళములలో నున్న ఇటాలియనులకు సహాయార్థము జర్మను కాల్బలము లొకచోటనుండి ఒకచోటికి మాటిమాటికి ప్రయాణము చేయుచుండుటవల్ల చాలా అలసియున్నవి.

ఈజిప్టులో పోరుచున్న భారతీయసైనిక దళములు

పంజాబీయులు బెలుచిస్థాన్ సైనికులు సరిహద్దుగాష్టి తుపాకి దళములు ఈజిప్టు యుద్ధములో పాల్గొనుచున్నట్లు ప్రకటింపబడినది.

టొబ్రూకువై భీకరమగు విమానదాడి

శత్రుసన్నయిలు దిగుటకు టొబ్రూకు ముఖ్యమగు రేవుగా వుపయోగపడుచున్నది. కనుక బ్రిటిషు వైమానికులు దానిపైన దృష్టి కేంద్రీకరించుచున్నారు. పెట్రోలుతో నిండియున్న శత్రునావ బాంబులగురికి బద్దలై సముద్రములోనికి పెట్రోలు వఱదిపారినది. ఒకశత్రునావకు దెబ్బతగిలినది టొబ్రూకుపైన శనివారం రాత్రికూడా మరలదాడి జరిగెను.

మెర్సామట్రూలో పెట్రోలు నిలువకు నిప్పంటుకొని జ్వాలలు ఆకసమెత్తునట్లే చెను.

గతవారము 67 శత్రువిమానములు కూలెను. బ్రిటిషువారు 59 విమానములు మాత్రమే కోల్పోయినట్లు లెక్క తేలినది.

మాల్టాపై దాడి

కైయిరో, జూలై 19:—

శనివారంరాత్రి మాల్టాపైన శత్రువిమాన సంరంభము చాలా తక్కువ. మూడుబ్రిటిషు విమానములు కనుపించుటలేదు.

నెల్లూరుజిల్లా రాజకీయసభ

వెంకటగిరిలో జరుగుట

(స్వకీయవిలేఖరి)

వెంకటగిరి, జూలై 19:—

శ్రీటంగుటూరి ప్రకాశం పంతులుగారి అధ్యక్షతకింద నేడు వెంకటగిరిపట్టణములో నెల్లూరుజిల్లా రాజకీయసభ జరిగినది.

కడప జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీమతి కె. రామసుబ్బమ్మగారు జాతీయపతాకము లేవనెత్తారు.

బీహారులో స్థానికసంఘములలో సభ్యులు గావున్న కాంగ్రెసువారందరు వాటిని వదలివేయుటకు ఆంధ్రదేశములోకూడా కాంగ్రెసువారలాగే చేయవలెను" అని సన్మాన సంఘాధ్యక్షుడు కనుపర్తి నారాయణరావుగారు స్వాగతోపన్యాసములో చెప్పారు.

శ్రీ దండు నారాయణరాజుగారు సభను ప్రారంభించారు.

టంగుటూరి ప్రకాశంగారు

తరువాత అధ్యక్షులైన శ్రీప్రకాశం పంతులుగారీలాగు చెప్పారు.—

"ప్రజాప్రభుత్వవిధాన మనగా యేమిటో కూడా భారతీయుల కిదివరకు తెలియదు బ్రిటిషువారే దానిని పుడు భారతీయులకిస్తున్నారు."అని అమెరికా రన్నారు ఇది యెంతమాత్రము నిజముకాదు. పూర్వకాలములో ఇండియాలోప్రజాప్రభుత్వంగుండేదైనవారిటీ వదలినవారికందరికీ వోటింగు హక్కుకూడా వుండేది. కంజీవరమునకు చేరువనున్న ఒకస్థలములోవున్న శిలాశాసనములో యీవిషయము స్పష్టముగావున్నది. అమెరికాగారు దానిని స్వయముగా చూడగోరిన యెడల నేను దానిని అమెరికాగారికి చూపిస్తాను. దానివల్ల అమెరికాగారి అజ్ఞానము పూర్తిగాతొలగుతుంది."

'రాష్ట్రగానము'

శ్రీ చెల్లపల్లిరాజుగారికి కృతిసమర్పణము

(స్వకీయవిలేఖరి)

నిడుబ్రోలు, జూలై 19:—

శ్రీయుత తుమ్మల సీతారామమూర్తిగారిచే రచియింపబడిన "రాష్ట్రగానము" అను గ్రంథమును శ్రీ రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ బహద్దూర్ (చల్లపల్లి జమీందారు) గారికి కృతిసమర్పణ మహోత్సవము శ్రీ కవిరాజ త్రిపురనేని రామస్వామిచౌదరి (బారిష్టరు) గారి అధ్యక్షతక్రింద అప్పికట్లలో జరిగెను.

సాహిత్యము, కవి యిష్టాగోష్ఠి సభ శ్రీ జాగర్లమూడి కృష్ణస్వామిచౌదరిగారి అధ్యక్షతక్రింద జరిగెను. తెలుగు పండితులును, ఉభయభాషా ప్రవీణులగు శ్రీ తుమ్మల సీతారామమూర్తిచౌదరిగారిని సన్మానించుటకు సభ జరిగెను.

పలువురు కవీశ్వరులు వారిని అభినందించుచూ వ్రాసిన పద్యములు పదివిరి

త్రిపురనేని రామస్వామి చౌదరిగారు, పూర్వకవులను గురించి ఆధునికకవులను గురించి దీర్ఘోపన్యాసము గావించిరి.

పలువురు ఆంధ్రరాష్ట్రావశ్యకతను రాష్ట్రభాషను ఆదరించమని చెప్పిరి. వచ్చిన ప్రతినిధులకు అల్పాహార విందొసగిరి.

అధ్యక్షులకు సభికులకు పుపన్యాసకులకు అభినందనముల జెప్పి సభను సమాప్తిచేసిరి.

రా॥ బి॥ తెల్లాకుల జాలయ్యగారు

ఆంధ్రనేనేటు మెంబరుగా ఎన్నుకోబడుట

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, జూలై 19:—

గుంటూరు పురపాలకసంఘాధ్యక్షులైన శ్రీయుత రా॥ బి॥ తెల్లాకుల జాలయ్య శ్రేష్ఠిగారు నిన్న ఎన్నికలలో ఆంధ్ర విశ్వవిద్యాలయపు సెనేటు మెంబరుగా ఎన్నుకోబడ్డారు. శ్రీయుతులు డాక్టరు చెఱువు రామకృష్ణయ్యగారు, పంసలూరి శేషతల్పశాయి (బార్-ఎట్-లా) గారు ఓడింపబడిరి. ఈ స్థానము గుంటూరుజిల్లాబోర్డు, మునిసిపలు సంఘములతరఫున నియమింపబడినది.

శ్రీ రా॥ బి॥ జాలయ్య 45 వోట్లు
డా॥ చె. రామకృష్ణయ్య 19"
శ్రీ తల్పశాయి 17"

శ్రీ ఎం. భక్తవత్సలంగారు

మదరాసు, జులై 19:—

మద్రాసు కాంగ్రెస్ శాసనసభల పార్టీ కన్వీనరు శ్రీ ఎం. భక్తవత్సలంగారు అసిస్టెంటు సెక్రటరీ చెక్కలి సుబ్రహ్మణ్యంగారినుండి వార్జీ తీసుకొనిరి.

విదేశధరలు

లండను మారకము

లండను, జూలై 18:—

	తంతెమీద	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు		4.02-1/2	4.02-1/2
,,		4.03 1/8	4.03 1/8
,, మాడ్రిడ్		40.5	40.5
,, మాంట్రీల్		4.43/4.47	4.43/4.47
,, బరజ్		17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కొ)		1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)		1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూలై 18:—

	శుక్రవారము క్లోజింగు	శనివారము క్లోజింగు
అక్టోబరు	18.80/18.81	18.78/18.79
డిసంబరు	18.94/18.95	18.90/18.90
జనవరి	18.97/18.97	18.92/18.92
మార్చి	19.03/19.06	18.97/19.00
మే	19.06/19.08	19.03/19.03
జూలై	Unquoted	19.09/19.09
మధ్యరకము హాజరు	20.14	20.12

October (Highest) 18.80 at 10.00
,, (Lowest) 18.72 at 10.38

న్యూయార్కు మారకం

న్యూయార్కు, జూలై 18:—

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు లండనుమీద	4.03 3/4	4.03 3/4

స్వదేశీ మిల్లునూలు

మద్రాసు, జూలై 20:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట)	రు.	అ. పై.
34/2 నిప్పాన్ చలవరకం	18-12-0	
34/2 కనుగ చలవరకం	19-12-0	
84/2 నిప్పాన్ చలవరకం	—	
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (ఏ)	
పూజ 38-8-0 (150 నెం. 1)	జోతి 38-8-0	
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)	46-0-0	
2/120 నెమలి	స్టాకులేదు	
2/120 స్టార్ ఎలిఫెంటు	,,	
జపాను రెయాన్ నూలు (డబుల్సు)		
మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	9-15-0	
40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు	7-13-0	
30 నెం (5పౌనులు) బూడిదరంగు	12-10-0	
30 నెం (5 పౌనులు)	16-0-0	
(కోయంబత్తూరు మిల్లునూలు)		
మదరాసు ధరలు		
20 1/2 కంబోడియా (10 పౌ॥ కట్ట)	9-15-0	
40 నెం రంగనిలాస్ (10 పౌ)	15-7-0	
40 నెం కామధేను (10 పౌను)	15-7-6	
40 నెం పయనీరు (5 పౌ)	12-10-0	
40 నెం (5 పౌ)	12-3-0	
30 నెం. పయనీరు (5 పౌనులు)	17-0-0	
80 నెం.	16-0-0	
100 నెం. పయనీరు	,,	23-0-0
,, ఇతర రకాలు	,,	21-0-0
28 నెం (10 పౌ)	12-13-0	
30 నెం ,,	12-15-0	
32 నెం ,,	13-1-0	

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూలై 20:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్ పప్పు ఆఫీసురకం	46-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం	95-0-0 95-8-0
ఎక్సుసెల్లర్	99-0-0 100-0-0
టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి	12-8-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుసెల్లరు	
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	134-0-0 135-0-0

చక్కెర

ప్యారీ యస్. యఫ్. ఓ. ఆర్.	
నెల్లికుప్పం	32-2-9
మదరాసు ధర	34-2-9
"సామర్లకోట"	స్టాకులేదు
"ఉయ్యూర్"	,,
"సక్రి"	37-5-9
"మాండియా"	36-12-9
"మోతిపూరు"	37-9-9
"కాన్‌పూరు" (గొజ్జిపూరుకు)	37-1-9

సి. ఆర్. ప్రభృతుల రాజినామాలు

చెన్నపురి, జూలై 18:—

శ్రీ సి. రాజగోపాలాచారిగారు తమ రాజీనామాను, డా॥ రాధన్, రామనాథన్, థేవర్, నేలం సుబ్రహ్మణ్యం, ఆర్ యస్. వెంకటరామ అయ్యర్, పి టి. వెంకటాచారి, అబ్దుల్ ఖాదర్ గార్ల రాజీనామాలు గవర్నరుగారికి మొన్నను పంపినారు.

రక్షణార్థులగు అనాథబిడ్డలు

మదరాసు, జూలై 19:—

బర్మా, మలయాలనుండి వచ్చువున్న రక్షణార్థులను అనాథ బాలబాలికలలో సుమారు బాలురను గుత్తిలోను, బాలికలను వానియంబాడిలోను ఉన్న అంజుమాని ఇస్లాము శరణాలయములకు పంపవలెననియు గాంధీ బాలికలను మదరాసు సేవాసదనమునకు పంపవలెననియు ఇమిగ్రంట్సు ప్రొటెక్టరుగారికి ప్రభుత్వంవారు తీర్మానించిరి. ప్రతి ఒకబాలునికి బాలికకు రూ 5 చొప్పున మొత్తం 150 మించకుండ ప్రతి ఒక సంస్థకు ఖర్చుల నిమిత్తం యిస్తుని చెప్పిరి.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 20:—	12-30 గం.	
సవరను 1-కి (టోకుధర)	38-12-0	
సవరను 1-కి (చిల్లరధర)	38-13-0	
మింటుబార్ గోల్డు తులి 1-కి (రెడి)	51-4-0	
,, ,, (వాయి)	51-6-0	
గోల్డుమూసా తులము 1-కి	50-13-0	
సీమవెండి తులము 100-కి (రెడి)	85-0-0	
వెండి ,, (వాయి)	83-8-0	
వెండి తులం 1-కి	0-14-0	

మదరాసు రేడియో

మంగళవారం, జూలై 21

కార్యక్రమ వివరాలు

(211; 41.27; 60.98 మీటర్లు.)

వార్తలు

తెలుగులో వార్తలు. ఉద. 7-30 గం. మధ్యా. 2-5 గం. సాయం. 6.25 గం. రాత్రి. 8-20 గం. (ప్రత్యేకం) ఆంగ్లమున, వార్తలు. ఉద. 8-0 గం. మధ్యా. 1-30గం. సాయం. 6-0 గం. రాత్రి. 9-20 గం. బదులు దాడి. సాయం. 6-10 గం. వాణిజ్యవార్తల సాయం. 6-15 గం. స్థానికవార్తలు. రాత్రి. 9-15 గం. బి. బి. సి. వార్తలు, కార్యక్రమం. రాత్రి. 9-30 గం. నుండి 10-0 గం

ప్రసంగాలు

వర్తమానవిషయాల ప్రసంగం. ఉద. 7-40 గం. పిల్లలకై ప్రసారం. (తెలుగు) సాయం. 4-0 గం. ఎక్కువ సంగీతంనూర్చి ప్రసంగం రాత్రి. 7-0 గం అక్షరాజ్యాల ప్రచార విమర్శ. రాత్రి 9 గ్రామీయులకై ప్రసారం. (తెలుగు) సాయం. 6-35 గం.

సంగీతం

యం. దుర్గాప్రసాద్ (గాత్రం) ఉద. 8-30 గం. సాయం. 5-45 గం. రాత్రి. 7-30 గం. యం. నీలకంఠఅయ్యరు (గాత్రం) మధ్యా. 2-30 గం. సాయం. 5-0 గం. కే. ఆర్. గణపతి (మురళి) సాయం. 6-45 గం. రాత్రి. 9-30 గం. కే. యస్. వెంకట్రామయ్యరు (ఫిడేలు) రాత్రి. 7-45 గం.

రికార్డుల సంగీతం

ఉద. 7-0 గం; 7-50 గం. 8-10 గం. మధ్యా. 1-35 గం. సాయం. 4-30 గం: 6-20 గం.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd

బొంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

గత 70 సం॥నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:

బొంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.

ఈదిగువ అడ్రసునకు దరఖాస్తులను పంపుడు:

యస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
సేలం.

★ అటు పరిశీలించు!

బ్రిల్ క్రీమ్

శిరోజములను అందముగా నుంచును.

మామూలుగా కన్పించే ఆకృతిలో ఒక పనిని చెరవేర్చి కొనలేని వారికి ఈ బ్రిల్ క్రీం శిరోజములను అందముగానుంచి మంచి ఆకారమునిచ్చును. చక్కగా తలమీద దువ్వుకొని అందముగా కన్పించేవారు తెలివితేటలు గలవారని తెలియచేయును. అటు తురుమదనంతో పరిశీలించుచు ఈరోజునే ఒక బ్రిల్ క్రీం సీసాను కొనుడు.



బ్రిల్ ఫోం పౌడరును వాడి చూడుడు:—చక్కగా మెరిసేటట్లు పోగొట్టి శిరోజములను మృదువుగాను మెత్తగాను ఉంచును.

కాలిఫోర్నియా ఫ్యూమీ కంపనీ లిమిటెడ్, లండన్‌వారిచే ఇంగ్లండులో తయారు చేయబడినది.

జిగురు లేదు — సబ్బు లేదు — స్పిరిట్ లేదు — పిండి లేదు.

మలేరియా, విషజ్వరము, లేక విస్పారములేకుండు తరి తర వ్యాధులబలన మీరు బాధపడి, స్వస్థతకొరకు వారి పంపుల్గాశోగ్యము బడసి, సోల్పోయినబలమును, ఉత్సాహము పంపాదించుటకుగాను వాలర్‌బరీస్ కాంపౌండు అద్వితీయ టానికని మీరు జ్ఞప్తియందుంచుకొనవలెను.

వాలర్‌బరీస్ కాంపౌండులో లోహము, భాస్వరము, మల్టు, బీఫ్‌పారము, బలము, పటుత్వము, పసితత్వము వేయాస్సు మూలపదార్థములు కలవు. క్షీరమున కంతకు బల మిచ్చునవి. తేనెదార్ఢ్యము బడయుటకు తోడ్పడును.

నేడే వాలర్‌బరీస్ కాంపౌండు కొనండి ప్రారంభించుడు. భావి ఆరోగ్య, భోగ్య మును స్థిరపరచుకొనుడు. రెండు సైజులు 8 ఔ॥ 16 ఔ॥ కీపాలు.

వాటర్ బరీస్
కాంపౌండు
దేహదార్ఢ్యమునకు

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

వసంతకుసుమాకరము

రసాయనసూత్రమేహరోగములకుమంచిది
రు 1 కి రూ 30.
ఆర్వరసాయనశాల, ముక్త్యాల

ఎలెక్ట్రిక్ మోటార్లు, స్టార్టర్లు, స్విచ్చీలు, కేబుల్సు వగైరా.
మెషినరీ, ఇనుపసామాను, టూల్‌స్టీల్, పనిముట్లు, క్రోంస్టీలు వగైరా.
డెమింగ్ అగ్రికల్చరల్ పంపులు, ఇంటికి పనికివచ్చు వాటర్ సిస్టములు.
డెల్కో మైనరుమోటార్లు మరియు వాటర్ సిస్టన్సు.
వివరములకు:
ఈసన్ యింజనీరింగ్ కంపెనీ,
ఎలెక్ట్రికల్, మెకానికల్ యింజనీర్సు అండ్ కంట్రాక్టర్సు.
నర్ దేశికాచారి రోడ్, - - - మైలాపూరు.
ఫోన్: 8040. పో. బా. నెం, 95. Telegrams: "EASUN".
బ్రాంచి: వెస్ట్ టవర్ స్ట్రీట్, మధుర.

యూరపుదేశపు శాస్త్రజ్ఞుల గొప్ప పరిశోధన
వి. యం. ఆపరేటస్



పది క్షణములలో ఉక్కువంటి సత్తువ చేకూరును. యీ వి. యం. ఆపరేటస్‌ను ధరించినచో రక్తనాళములు పది క్షణములలో చక్కబడును. కొలది రోజులలోనే బలము చేకూర్చును. యూరపులో వేలకొలది జనులు ఇదివరకే బలమును తిరిగి పొంది, జీవితమును ఆనందముగ గడుపుచుండిరి. అపాయకరమైన ఔషధములను సేవించి యింకను నిస్సత్తువచే బాధపడుచుండిన యీ వి. యం. ఆపరేటస్‌ను తుదసారి వాడిచూడుడు. ప్రశస్తమైన, యూరపులో చేయబడిన ఆపరేటస్ రు. 9/- (10 సం॥రములు గ్యారంటీ) రెండవ రకము రు. 6/-(పోస్టేజి అదనము.) ఉత్తర ప్రత్యుత్తరము లన్నియు రహస్యముగా నుంచబడును.
UNIVERSAL TRADING AGENCY (A. P. M.) AMRITSAR.

ఒక స్పెషల్ సబ్బు
గుడ్డలను ఎక్కువ తెల్లగా చేయుటకు

★ ఇంటిలో గుడ్డలను ఉతుకుట కష్టమనిపించదు
★ నాణ్యమైన గుడ్డలను చెడగొట్టదు
★ మృగముల క్రొవ్వు ఏమాత్రము లేదు
టాటాయిల్ మిల్స్ కంపెనీ, బొంబాయి, తాతాపురం అండ్ బొంబాయి.

హరిజనపత్రికను ప్రభుత్వం నిషేధిస్తే?

పత్రిక అంతరించినా ప్రబోధం అంతరించదు

అది ప్రభుత్వానికే నష్టప్రదమగు కార్యమగును

'బ్రిటనుకు నిజమగు మిత్రుడు నేనే'—గాంధి

అహమ్మదాబాదు, జూలై 19:—

హరిజన పత్రికను ప్రభుత్వమువారు నిషేధించి అంతరింపజేస్తే యెట్లుగాను? అని చాలామంది గాంధిమహాత్ముని ప్రశ్నించుచున్నారు. అందుకుసమాధానంగా మహాత్ముడు యీ వారం హరిజనపత్రికలో యిట్లు వ్రాసెను.

హరిజనపత్రికను ప్రకటించకూడదనే నిషేధపు టుత్తరువులను గవర్నమెంటు తయారు చేయుచున్నారనియు, అవి జారీచేయబడుటకు సిద్ధముగా నున్నవనియు పదుంపులుకలవు కాని, హరిజనపత్రికానిషేధమును గూర్చి ఎవరున్నా ఆందోళనపడ నవసరము లేదని విన్నవించుచున్నాను. పత్రిక అణచివేయబడవచ్చును అటువంటి ఆజ్ఞలు గాగానే పత్రికను నడిపివేయవలసినదిగా హరిజనపత్రికా నిర్వాహకునకు తెలియజేయనైనది అట్టి సర్కారు ఉత్తరువులను ఉల్లంఘించి శాసనాతిక్రమణచేయడం సత్యాగ్రహోద్యమంలోని భాగంకాదు.

హరిజనపత్రిక అంతమొందు గాక!! కాని, నేను బ్రతికియున్నంతవరకు ఆ పత్రిక నడ్డ వ్యాపింపజేయబడేదే కాని ప్రదేశము మాత్రము అంతరించజాలదు. శరీరము నశించినను ఆత్మ అక్షయమగానే యుండును. ఆ పత్రికా సందేశము కోట్లకొలది ప్రజలద్వారా ప్రచారముకావలెను.

ఛాందసమాత బిడ్డలమని చెప్పుకొనెడికోట్లకొలది హిందువులతరపునను, మహమ్మదీయుల తరపునను హిందువులుకానట్టి, తదితర భాగీయుల తరపునను నేను ప్రతినిధిగా మాటలాడుచున్నానని ప్రకటించుకొనుచున్నాను. ఇందుకు నేనవధార్కారుగారును, క్వాయిన్-యీ-ఆజాము జిన్నాగారును నన్ను క్షమించుదురుగాక! ఈ దేశములోని ప్రతిభారతీయుని స్వాతంత్ర్యముకొరకై నేను జీవించుచున్నాను. ప్రతి భారతీయుని స్వాతంత్ర్యముకొరకై నేను నా ప్రాణములనర్పించగల ఆత్మబలమును పొందగోరుచున్నాను.

హరిజనపత్రికా వ్యాప్తి

హరిజనపత్రిక నేడు ఎట్లున్నదో పరిశీలించుము గాక! అది (రెండు ప్రదేశములలో) ఇంగ్లీషులోను, హిందీలోను, ఉర్దూలోను ప్రకటింపబడుచున్నది. (రెండు ప్రదేశములనుండి) అరవములోను, తెలుగులోను ప్రకటింపబడుచున్నది. (రెండు ప్రదేశములనుండి) మరాఠీలోను, గుజరాతీలోను, కన్నడములోను ప్రకటింపబడుచున్నది అది బెంగాలీభాషలోకూడా ప్రకటింపబడుటకు సిద్ధముగా నున్నది. అందుకు ప్రభుత్వము నాకు అనుమతి ఇవ్వనిక్షేపింపబడుచున్నది. అస్సాములోను, కేరళరాష్ట్రములోను, సింధురాష్ట్రములోనుకూడా దానిని ప్రకటింపగోరుచు దరఖాస్తులు వచ్చినవి ఈదేశములోని ఇతర వారపత్రికలతో పోల్చిచూచినయెడల హరిజనపత్రికయొక్క వివిధభాషలలోని ప్రచురణములలో ఒక్కటి తప్ప మిగిలిన ప్రచురణము లన్నియు ఎక్కువ ప్రచారము కలియున్నవి.

ఇటువంటిపత్రికను అణచివేయుట స్వల్ప విషయముకాదని మనవిచేయుచున్నాను అందువల్ల ప్రజలకు కలిగే నష్టముకంటె గవర్నమెంటుకు కలిగెడినష్టమే యెక్కువైనది. ఇటువంటి ప్రజాకర్షణీయమైన పత్రికను సంహరించుటవల్ల గవర్నమెంటువారు ప్రజలద్వేషమునకు పాత్రులయ్యెదరు.

అంతేగాక, యిది ఇతరపత్రికలవలె వార్తలను ప్రకటించేది కాదు. ఇది సమాచార పత్రికకాదు. యిది సందేశ పత్రిక-ప్రజలు వినోదకాలక్షేపమునకై యీ పత్రికను కొని చదువుటలేదు సద్విషయములను నేర్చుకొనుటకు, తమ నిత్యకృత్యజీవితమును తదనుగుణముగా సాగించుటకై చదువుచున్నారు. అహింసాధర్మప్రవృత్తియందు వారు ప్రతివారము ఈ పత్రికద్వారా అనేక పాఠములను నేర్చుకొనుచున్నారు. ప్రజలకు జ్ఞానప్రసాదమవలెనున్న ఈ పత్రికను తుదముట్టించివారము వారము వారికి భక్తి లేకుండా చేయుటవల్ల ప్రభుత్వమువారికి శ్రేయస్కరముకాదు

హరిజన పత్రిక బ్రిటిషు ప్రతికూలపత్రిక కాదు

హరిజన పత్రిక బ్రిటిషువారికి అపకారం చేసేదికాదు ఇది ఆద్యంతము బ్రిటిషుపక్షపాతమానవుల పత్రిక. బ్రిటిషువారేసందర్భములో పొరబడి తప్పుత్రోవను త్రొక్కుచున్నారో, ఆ విషయమును అత్యంత స్నేహభావముతో యీపత్రిక వారికి విశదీకరించుచుండును. బ్రిటిషువారి క్షేమమునే యీ పత్రిక కాంక్షించుచుండును.

ఆంగ్లో యిండియను పత్రికలు గవర్నమెంటువారికి చాలా ప్రీతికరములని నాకు తెలియును. క్రమేణ శిథిలమగుచున్న సామ్రాజ్య తత్వమునే అవి వెల్లడించుచున్నవి. ఈ సంగ్రామంలో బ్రిటిషువారెల్చినను ఓడినను కూడా, సామ్రాజ్యకాంక్షమాత్రము అంతరించవలసినదై యున్నది ఆ సామ్రాజ్య వాదము వెనుకటి కాలంలో బ్రిటిషువారి కేమైనా అక్కరకు వచ్చినదేమో గాని ఇప్పుడు మాత్రము దివారికి నిశ్చయముగా నిరుపయోగకరమైనదే. ఈ విధంగా అవ్యయించిచూచితే, ఆంగ్లో యిండియను పత్రికలే బ్రిటిషు క్షేమలాభ ప్రతికూలమైనవి. హరిజనపత్రిక బ్రిటిషు క్షేమానకూలమైనది. ఏ సామ్రాజ్యవాదము ఇంగ్లాండును నష్టపరచునన్నదో, అటువంటి సామ్రాజ్యవాదమునే కొనియాడిసమర్థించుచు, సత్యమును కప్పిపుచ్చి యీ ఆంగ్లో యిండియను పత్రికలు వారికి బ్రిటిషువారి యెడల ద్వేషబీజములను చెదజల్లుచున్నవి. ఇట్టి అధర్మగతిని అరికట్టుకొనుటకే నేను కృషిచేయుచున్నాను. నేనెంతటి దుర్బలుడనైనను, యీయుద్యమములో నేను లీనమై ఆత్మార్పణచేసి పనిచేయుచున్నాను. సామ్రాజ్యనిరంకుశత్వమునుండి భారతదేశమునకు విముక్తి కలుగజేయుటకయి యీ యుద్యమము ఆక్కరకు వచ్చేయెడల, బ్రిటిషువారిపక్షమును అత్యంత సమర్థముగా యుద్ధసహాయము చేయుటకుకూడా ఈ యుద్యమము ఉద్దేశింపబడినది. కాబట్టి హరిజనపత్రికను వారు అంతరింపజేసినచో వారు తుదముట్టించునది ఏమో వారే ప్రకటించదగును.

పత్రికారచనలో జాగ్రత్త

పై అధికారులర్లు, ఏవిధమైన అనుపు ఆజ్ఞలు అవసరంలేకుండానే, హరిజన పత్రికలో ప్రకటింపబడు వ్యాసముల విషయములో జేనెక్కువ నిగ్రహమును అవలంబించుచున్నాను. మనసైనిక సంచార వ్యవహారములనుగూర్చిగాని, సైనిక స్థావరములనుగూర్చిగాని, శత్రువులకు ఆచూకీ యివ్వగల విషయములను వేనిపైనను చేసెరిగినంతవరకు పత్రికలో ప్రకటింప నిచ్చుటలేదు. కంగారు పుట్టించే విషయములు గాని, అతిశయోక్తులు గాని పత్రికలో ప్రకటింపబడకుండునట్లుగా చాలా జాగ్రత్త వహింపబడుచున్నది. వాక్యములలో ప్రయోగింపబడు విశేషణములను, అవ్యయములను బాగా తూచివేసి నట్లుగా ప్రయోగించుచున్నాను. ఏవైనా పొరబాటు లున్నవని చూపించిన యెడల అట్టివారిని బస్వకొనుటకును, సవరించుటకును, నేనెప్పుడును సిద్ధముగా నున్నానని గవర్నమెంటువారికి తెలిసిన విషయమే.

రష్యా యుద్ధము

(1-వ పేజి తరువాయి)

కరేలియా ప్రాంతమున ఘోరయుద్ధము జరిగెను. మన సేనలు శత్రువుపై తిరుగుబాట్లు గావించెను. సాయంసమయమున మన సైనికులు టాంకుల సహాయముతో ఒక జనావాసముపొక్క వాయవ్య పరిసరములలో ప్రవేశించిరి. వీధులలో యుద్ధము జరిగెను. జర్మనులలో వేయిమందిపైగా నశించిరి. మనవారు 14 టాంకు విధ్వంసక ఫిరంగులను, 4 పెద్ద ఫిరంగులను పట్టుకొనిరి.

వరోనెజ్ రంగములో మరియొక ప్రాంతమునందు మన సైనికులు ఘోరముగా ఫిరంగులు పేల్చియు, బాంబులువేసియు, గొప్ప శత్రుసైనికదళమును డాన్‌నదివద్దకు నెట్టివేసిరి. అటుతరువాత మన పదాతులు వెళ్లి శత్రువులను పూర్తిగా ఓడించిరి.

మిల్లొరోవో రంగము

మిల్లొరోవో ప్రాంతమున మన సైనికులు జర్మనుల చాదులను ప్రతిఘటించి ఘోరముగా పోరాడిరి. మన సైనికులదళ మొకటి, భారమైన టాంకులసహాయముతో 2 రోజుల పర్యంతము పోరాడి 2 జర్మను పదాతి దళములను నాశనకరమునరలించెను. నందలకొలది జర్మనులు హతులైరి. 16 శత్రుటాంకులు నాశమయ్యెను. జర్మనులు విశేషముగా క్రొత్తసేనలను తెచ్చిన మీదట మనసైనికులు వెనుకకు తగ్గిరి.

మరియొకప్రాంతములో ఆకాశగోడులలో దాగిన జర్మనులను మనవారు నామరూపములు లేకుండ చేసివేసిరి.

కాలినడ్రంగములో కాపలా ముఠాలు చురుకుగా పనిచేసెను.

వొరోషిలోవుగ్రాడ్ ఖాళీచేయుటకు కారణము

మాస్కో, జూలై 20:—

మాస్కోయందలి రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

రెండువైపులనుండి అనగా, తూర్పున లిస్కాంపుకండియు, దక్షిణమున మిల్లరోవా నుండి కామెన్సువైపును జర్మనులు నిరంతరముగా ముందుకు వచ్చుటచేత రష్యావారు వరోషిలోవ్‌గ్రాడును ఖాళీచేయక తప్పినదగాదు. పశ్చిమమునుండి తూర్పుకు వెళుతైల్వేమార్గమిరువైపుల లిసిశ్చాంస్కా - కామెన్స్కాల మధ్య ఈ పట్టణము కలదు. దక్షిణమున జర్మనులు చొచ్చుకొని వచ్చుచుండుటచేత, వొరోషిలోవ్‌గ్రాడ్ నందలి సైనికులు వేగిపోదురేమో యనుభయ మేర్పడెను. జర్మనీవారు కడుంగడు శీఘ్రముగా చొచ్చుకొని వచ్చుచుండుటచే ఈ పట్టణమును రష్యావారు ఖాళీచేయవలసివచ్చునని ఊహించియేయుంటిమి ఈపట్టణము నష్టమగుటవల్ల రష్యాస్థితిగతు లెంతో ఉపద్రవకరముగా నున్నవో ఊహింపవచ్చును. దక్షిణమున ప్రధానమైన యుద్ధముయొక్క ముందు జరుగవలసియున్నది. వెనుకకు వెళ్లుచున్న రష్యాసేనలను చిందరవందరచేసి, అవి యుద్ధమునకై ఒకచోట సమావేశము కాకుండచేయవలెనని జర్మనులు ప్రయత్నించుచున్నారు. జర్మనులకు సాధ్యమైనంత నష్టముచేసి వారిబలమును తగ్గింపవలెనని రష్యావారు ప్రయత్నించుచున్నారు. ఏవైన నౌకలు నుంచి అనుకూలపడేశమునపెట్టి అచ్చట జర్మనులతో యుద్ధముచేసి ఓడించుట రష్యావారి ప్రధానోద్దేశ్యమైయున్నది. ప్రధానమైన ఈ యుద్దేశ్యమునవలె వరోషిలోవ్‌గ్రాడును రక్షింపబయత్నించుట సమంజసముకాదని రష్యావారు తలచిరి ఈ పట్టణము రైల్వేఇంజనిర్మాణమునకు ప్రసిద్ధమైన పారిశ్రామిక పట్టణము. ఈ పట్టణము జర్మనుల వశమగుట రష్యావారికి గొప్పనష్టమే యనెప్పవలెను. కాని ప్రధానోద్దేశ్యమును మనసునందిడుకొని రష్యావారు దానిని ఖాళీచేసిరి.

వరోనెజ్ వద్ద రష్యావారి స్థితి బలపడుచున్నది

లండను, జూలై 20:—

నేటి ఉదయము మాస్కో రేడియో ఈ క్రిందివిధముగా చెప్పెను:— వరోనెజ్‌ను రక్షించుచున్న రష్యాసైనికుల బలము అభివృద్ధియగుచున్నది. శత్రుటాంకులమీదను, పెంటూరుసైనికులమీదను సోవియట్‌సైనికులు గాయించుచున్న పోట్లతీవ్రత హెచ్చుచున్నది. గత

(2-వ పేజి తరువాయి)

నులు లేకుండా చాలా ఘోరకృత్యాలు చేస్తున్నారు. వీరు ప్రపంచములో అన్ని దేశాలను జయించగలిగినయెడల విశ్వమానవకోటికి అది దారుణమైన విపత్తు కలుగనున్నది.

మిత్రమండలికి గొప్ప ద్రోహము

ప్రపంచమున సమస్తప్రజలను కాపాడుటకు నాగర కతగల అన్ని దేశాలవారున్ను యిప్పుడు విశ్వప్రయత్నము చేస్తున్నారు ప్రపంచములో ప్రజాప్రభుత్వ విధానమును స్థిరపరుచుటకే వీరు శత్రువులతో పోరాడుచున్నారు. గాంధిగారి దేశాలవారికందరికి యిప్పుడు మహాద్రోహంచేశారు. ఇది దొంగపోటుమన కత్తితో పొడవబడుటవంటిదే. బందిపోటు దొంగలు గ్రామస్థులను బూకరించుటవంటిదే.

ఇండియాలో ప్రజలలో యేకీభావము లేకపోవడమువల్లనే ఇండియాను జయించుటకు మనకెక్కువ అవకాశమున్నదని శత్రువులు ఆశపడుచున్నారు. ఇటువంటి సమయములో గాంధిగారు దేశములో సమష్టిసత్యాగ్రహమును ప్రారంభించినయెడల గాంధిగారు కూడా మహాద్రోహమును మాతృదేశమునకు చేసినవారవుతారు.

ఇండియాలోని ప్రజలలో అధికమైనరాజకీయ పరిజ్ఞానమును, అభివృద్ధిని కాంగ్రెసువారే కలుగజేశారు. అటువంటి కాంగ్రెసువారిప్పుడు యిటువంటి తీర్మానములు చేసినందుకు నేను చాలా విచారిస్తున్నాను. దీనివల్ల ఇండియా దేశముయొక్క స్వాతంత్ర్యమునకు మాత్రమే కాకుండా ప్రపంచములో అన్ని దేశాల స్వాతంత్ర్యమునకున్నుకూడా భంగము కలగకమానదు.

కాంగ్రెసువారి నిరంకుశ పరిపాలన

కాంగ్రెసువారు ఇండియాలో డిక్టేటరుషిపు నేర్పరచి ఇండియాను నిరంకుశముగా పరిపాలించవలెనని కోరుచున్నారనుట కేమి సందేహములేదు. ఇతర దేశములోని ఫాసిస్టులవంటివినికూడా కాంగ్రెసువారు మించిపోతున్నారు. మనకు ఇండియాలోవున్న పెక్కుకోట్లమంది కార్మికులలోను, 9 కోట్లమంది ముస్లిములలోను 10 కోట్లమంది నిమ్నజాతులలోను 13 కోట్లమంది సంస్థానాల ప్రజలలోను వక్కరుకూడా సత్యాగ్రహములో పాల్గొనరని నేను గట్టినమ్మకముతో చెప్పగలను.

హిందువులలోకూడ లేమ బాధ్యత నస్థాపించిన హిందూమహాసభ మితవాదపక్షము మెవలైన పక్షములవారున్నూ, పరిశ్రమల యజమానులున్నూ సత్యాగ్రహములలో ఎంత మాత్రముచేరరు. సత్యాగ్రహము పూర్తిగా విఫలమయేలానుచేయుట నిజముగా భారతీయులైన వారికందరికి యిప్పుడు ముఖ్యకర్తవ్యమైవున్నది.

దేశములో కాంగ్రెసువారి పలుకుబడి కొంతకాలంనుంచి లగ్గిపోతూవున్నది. దానిని నిలవబెట్టుకొనుటకే వారు సత్యాగ్రహమును జరుపవలెననుడల పకడు తన తలనొప్పి పోవడానికి తన చేతులను విరగగొట్టుకోవడము వంటిదే అవుతుంది.

సర్ మహమ్మద్ ఉస్మానుగారు

మదరాసు, జూలై 20:—

ఇండియా ప్రభుత్వ టపా, విమానశాఖా మంత్రియైన గౌ॥ సర్ మహమ్మద్ ఉస్మానుగారు జూలై 24 గ్రాండుట్రంకు ఎక్సుప్రెస్సులో మద్రాసు నుండి ఢిల్లీకి వెళ్లుచున్నారు.

భారతరక్షణనిబంధనల కేసు

మదరాసు, జూలై 19:—

తిరువల్లిక్కేణి వాస్తవ్యులు శ్రీ టి శంకర్ మే 18 తేదిని కాంగ్రెసు భవనంలో విద్వేషకరప్రసంగ మొనర్చినందులకు 2 వ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు భారతరక్షణ నిబంధనలక్రింద 6 మాసాల శిక్ష విధించిరి.

జర్మనీపై బ్రిటిషు విమానాలు

లండను, జూలై 20:—

నిన్న ఆదివారంరాత్రి జర్మనీమీదికి బ్రిటిషు రాయలు విమానములు పోయెను.

24 గంటలలో మనకు క్రొత్తవిజయములు సమకూరినవి. డాన్‌నదిపై జర్మనులు కట్టిన ముఖ్యమైన ఒక వంతెనను రష్యావారు వశపరుచుకొని, తూర్పుతీరమున శత్రువులు లేకుండచేసిరి.

వరోనెజ్ దక్షిణమున ఒక సోవియటు దళము ముందుకుపోవుచు ముఖ్యమైన ఒక జనావాసమును పట్టుకొనిరి. 7వ జర్మను పదాతిదళములో చాలగా నుండినవారు చిందరవందరగా డాన్‌నది పశ్చిమతీరమునకు పారిపోయిరి. శత్రువుల చేతిలోనున్న మరియొక వంతెనపై యిప్పుడు ఘోరయుద్ధము జరుగుచున్నది 6 వ, 7 వ హంగేరియను ప్రదేశపు టాంకులసహాయముతో నొక్క ముఖ్యప్రదేశమును గావించిన తిరుగుబాటు భగ్నమయ్యెను. శత్రువులకు ఒక పదాతిదళము నష్టమయ్యెను.

జర్మను నౌకావిఘాతములు

రష్యా విమానముల చర్య

మాస్కో, జూలై 19:—

ఉత్తర నార్వేయందలి ఒక రేవునుండి ఫిన్లాండుకు వచ్చుచుండిన 8 సేలటన్నుల జర్మనుటాంకరును రష్యావారు ముంచిరని నేడు మాస్కోరేడియో ప్రకటించెను.

రెండు జర్మను రవాణానావలను రష్యా విమానికులు ముంచిరనియు, మరియొకటి కొస్తాకాపలానౌకను వెడగొట్టిరనియు, ప్రవాదా పత్రిక ప్రకటించెను. ఈ రవాణానావలలో నొకటి నార్వేనుండి ఫిన్లాండుకు వస్త్రాలు పెట్టెలు కుప్పలుగా నుండెను. రష్యావారు జర్మనునావలను ముంచివేయు నుండుటచేత జర్మనులు తమనావలకు కాపలాగా గుండ్రనావలను పంపవలసివచ్చుచున్నది. ప్రతిరోజు ఘోర విమానయుద్ధములు జరుగుచున్నవి. జర్మనుల నావలను ముంచుటకు రష్యావారు 30 నుండి 200 విమానముల నుపయోగించుచున్నారు.

గోరింగు పదభ్రష్టత

జూరిచ్, జూలై 19 —

నాజీ విమానదళముల సర్వాధికారము పుడు గోరింగుకు లేదనియు ఆ అధికారము పుడు గెస్టెపో నాయకుడు హిమ్మలరు చేతిలో యిస్తున్నాడనియు రూఢికానట్టి వార్తలు అందియున్నవి.

గోరింగారు రష్యాకుపంపబడి అక్కడ ఒక జర్మను సైమానికదళమునకు సేనానిగా నుంటున్నట్లుకూడా యీ వార్తలు చెబుతున్నవి.

శార్వేటినగరం జమీందారీకేసు

మదరాసు, జూలై 17:—

కార్వేటినగరం జమీందారుగారు ఎస్టేటులందు ఉక్షు 33 సెక్షను ప్రకారం రైతులపై దాఖలు చేసిన కేసులో హైకోర్టు న్యాయమూర్తులు కుప్పస్వామయ్యరుగారు వారికనుకూలముగా తీర్పుచెప్పిరి. రయితు మెరకధూమిపై తనమాతినీరుతోనే పండించుకొన్న పల్లపుపంటపై జమీందారు పల్లపురేటుశిస్తు వెల్లించకోరెను. పంటవారీశిస్తు వెల్లించవలసియుండునని ఆతడు వాదించగ, మనవారి మెరకధూమికి అతితక్కువ రేటేపన్నులు చేయాలీగాదని, పంటను బట్టి యెక్కువ రేటు 13½(3) సెక్షను ప్రకారం వసూలు చేయరాదని రయితులు వాదించిరి. రైతు తనయొక్క నూతినీరుతోనే పల్లపుపంట పండించుచున్నాచిరకాలంనుండి పల్లపురేటు శిస్తువసూలుచేయు ఆచారమున్నందుకు కంట్రాక్టు తన్నట్లే ఎంచవచ్చునని యున్నాయమూర్తి తీర్పునెప్పెను. మెరకధూములలోమనవారిచేటులో ఏ-తక్కువైతేఅదే వసూలు చేయాలను నియమంగూర్చి ధూమిలో అనేకరకాల పంటపండించుటకు వీలున్నపుడు పంటనుబట్టి పంటవారీ శిస్తురేటు వసూలు చేయుట సబబుగనే యుండనిరి. ధూస్వామి రయితుకు చేకూరిన పంట అభివృద్ధిలో భాగం కోరలేదని చెల్పుచు, 2 వ అపీలు అంగీకరించి ఆక్షేపణలను ఖర్చులతో త్రోసివేసెను.

డి. మునికన్నయ్యగారు అపీలుదారు తరపునను ఎస్. ఎ. శేషాద్రిఅయ్యంగారు ప్రతివాది తరపునను వాదించిరి.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
బెజవాడ (లేక) రాజమండ్రి
వారి బొమ్మధములును, గ్రంథములును, అనుభూతి బొమ్మధములును, లోకప్రసిద్ధములు. కావలసినవారు వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. మరియు వారి స్టాకిస్టుల అందరిదగ్గర కూడ లభింపగలవు.

ఘనసార చందిని
శరీరోగమునకు వజ్రాయుధము. ఎరుపు, నీలపు, పసిమి మొదలగు అంటు శరీరోగములను స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును. సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి. ప్రత్యేకం. అనుపానమునకు చందిని అత్తరు సీసా రు 0-8-0
పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా.
నెం. 8.

FREE
RADIUM CHEMICAL GOLD
Wanted Agents every where. Particulars Free.
Persons willing to have a Sample Set containing 6 Tolas R.C. gold 2 Earings, 2, Bangles 2, Rings must send -19/- Stamp or M. O. in advance for Packing & Postage.
ALLIED TRADERS P.B. No 261 LAHORE

ఇచ్చటి వాస్తవ్యులు ఉరఖామ్మవేయు సమయములేదు!

జపానువారు స్వాధీనం చేసికొనిన చైనాలోని వ్యాపార ప్రపంచంలో చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండ చైనావారిని జపానువారు ఉద్యోగముల నుంచి తొలగించారు. ఇప్పుడు చైనాలో చీనా పారిశ్రామికదారులు లేరు, చైనా సాహులూలేవు. ఉద్యోగాలలో చైనావారు లేరు; గుమాస్తాలు లేరు; టైపుచేయువారు లేరు. తుబ్బగుదుకు బజార్లు వెంబడి తిరిగి అమ్ముకొని జీవించే చైనావారు గూడలేరు. ఇవన్నియు జపానువారి స్వాధీనమై యున్నవి. ఇవి వారికి యుద్ధ ప్రతిఫలములు. జపానువారు వచ్చినప్పుడు ఇదే జరుగుతుంది.

ఇది ఇండియాలో జరుగువరకు నీవు చూస్తూ ఊరుకొనవద్దు. మన రక్షణశక్తి బలపరచుకొని మన గెలుపు నిశ్చయమగువరకు ప్రతి వ్యక్తి యొక్క (స్త్రీగాని, పురుషుడుగాని) సహాయము కావలసియున్నది.

జపానువారి నెదుర్కొనుటకై దేశీయ యుద్ధరంగమును తయారు చేయుడు.

STANDARD HEALTH
A treatise giving sensational information on Body-building, Rejuvenation and other topics of vital interest.
GREENFIELDS LIMITED SRINAGAR KASHMIR

వారమున కొకసారి శిరోజములను శుభ్రపరచుటకు నిబంధనములు
అమ్మలారా, మీరుగ్రహించవలసిన అమూల్యమగు విషయము ఇదిగో!

1 ఒకసీసా టాంకో కొబ్బెరనూనె షాంపూను కొనుడు(స్వల్పవెల నేడేకొనుడు.)

2 వెంట్రుకలను మర్దన చేయుడు.

3 మరుసు సమృద్ధిగా లభించువరకు షాంపూను ధారాళముగా పట్టించుడు. సుభ్రమైన నీటితో కడుగుడు. వెంట్రుకలు ఆరనిండు.

4 బ్రష్‌తో దువ్వుగా తుడిచి, వెంట్రుకలను దువ్వినమీదట దాని ఫలితమును చూచి ఆనందించుడు.

టాంకో కొబ్బెరనూనె షాంపూ మీ వెంట్రుకలను మృదుపరచును గట్టిపరచును, మెరుగు నిచ్చును. ఎల్లప్పుడు వాడుడు. అన్ని గొప్ప అంగడ్లలో దొరకును.

టాంకో కొబ్బెరనూనె షాంపూ
అమోఘ సర్వ డిసాట్రుమెంటు,
A TATA PRODUCT
మదరాసు అండు సికింద్రాబాదు.
టాటాయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ తాతాపురం, బొంబాయివారిచే తయారుచేయబడినది.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.